Follow: @ANNTELUGU
15-02-2025
ANN తెలుగు
# మహా పత్రిక
శనివారం, హైదరాబాద్ సంపుటి- 22 సంచిక- 75 పేజీలు-08 వెల-రూ.6
PUBLISHED FROM HYDERABAD | TIRUPATI REGISTERED NUMBER: APTEL/2003/09316 WWW.EPAPER.MAHAADAILY.COM



అమెరికా భారత్ కోసం అద్భుతమైన
## వాణిజ్య ఒప్పందాలు
త్వరలో ప్రకటిస్తామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటన
భారత్‌కు ఎఫ్-35 యుద్ధ విమానాలు
మోదీ-ట్రంప్ భేటీలో కీలక ఒప్పందాలు
అక్రమ వలసదారులను వెనక్కి తీసుకొస్తాం : మోదీ
02

టాప్ న్యూస్

### కేంద్రంపై ఒత్తిడి తెద్దాం 42% రిజర్వేషన్ సాధిద్దాం
- దీని కోసం అన్ని పార్టీలను కలుపుకుపోవాలి
- కులగణన వెనుక పెద్ద కుట్ర
- గ్రామాల్లో జనాభాను తగ్గించేశారు
- తప్పులు సరిచేసి బీసీలకు న్యాయం చేయాలి
- మాజీ మంత్రి తలసాని
- సీఎం రేవంత్‌కు తలసాని సూచన



02

### రవాణా సేవలో ఇబ్బందులు తలెత్తొద్దు
- పాఠశాలల్లోనూ రోడ్ సేఫ్టీపై అవగాహన కల్పించాలి
- మంత్రి పొన్నం ప్రభాకర్
- కొత్తగా నియామకమైన ఆర్టీఏ సభ్యులకు దిశానిర్దేశం



02

### రాహుల్ గాంధీది ఏ కులమో చెప్పాలి
- సామాజిక బహిష్కరణ చేయడానికి రేవంత్ రెడ్డి ఎవరు?
- సీఎం రేవంత్ వ్యాఖ్యలకు ఎంపీ రఘునందన్ కౌంటర్



02



### హైకోర్టుకు ముగ్గురు శాశ్వత న్యాయమూర్తులు
- ప్రమాణం చేయించిన సీజే సుజయ్ పాల్
- సుప్రీంకోర్టు కొలీజియం సిఫారసులను పరిగణనలోకి తీసుకుని కేంద్రం నిర్ణయం

వివరాలు 2లో



### చారిత్రాత్మక నిర్ణయాలు ప్రజల్లోకి తీసుకెళ్లండి
- కార్యకర్తలు అలకవీడి బాధ్యతగా భావించాలి
- మీ మీదే ప్రభుత్వ పథకాల విజయం
- టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్

వివరాలు 3లో



### తెలంగాణ కాంగ్రెస్ కొత్త ఇన్‌ఛార్జ్‌గా మీనాక్షి నటరాజన్
దీపా దాస్ మున్షీ ఔట్

వివరాలు 3లో

# ప్రధాని మోదీ బీసీ కాదు

## 2002 వరకు ఉన్నత కులంలోనే మోదీ

### ఆయన సీఎం అయ్యాక.. కులాన్ని బీసీలో కలుపుకున్నారు

నేను సిద్ధం.. ఇక మోదీపై యుద్ధం.. సర్వే జరగకూడదని మోదీ, కేసీఆర్ కలిసి కుట్ర

సర్వేలో పాల్గొనని కేసీఆర్ కు సామాజిక బహిష్కరణే శిక్ష

బీఆర్ఎస్ పార్టీ ఒక దొంగల ముఠా.. కేటీఆర్, హరీష్ రావు, కవిత, పోచంపల్లి దొంగలు

జనాభా లేకపోయినా రావులంతా పదవులు పంచుకున్నారు

నేను ఆఖరిరెడ్డి సీఎం అయినా ఫర్వాలేదు.. మా నాయకుడు రాహుల్ గాంధీ ఆదేశాల మేరకే పనిచేస్తా: సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు

పీసీసీ చీఫ్ మహేష్ ఆధ్వర్యంలో బీసీ కులగణన, ఎస్సీ వర్గీకరణపై పవర్ పాయింట్ ప్రజంటేషన్

యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడి బాధ్యతల స్వీకరణ కార్యక్రమంలో ఉత్తేజపరిచిన సీఎం

**హైదరాబాద్, మహా:** ప్రధాని మోదీ బీసీ కాదని.. కన్వర్టెడ్ అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. 2002 వరకు ఉన్నత కులంలో మోదీ ఉండేవారని.. మోదీ సీఎం అయ్యాక ఆయన కులాన్ని బీసీల్లో కలిపారని కీలక వ్యాఖ్యలు చేశారు. తాను ప్రధాని మోదీ కులం గురించి ఆషామాషీగా చెప్పడం లేదు.. అన్నీ తెలుసుకునే మాట్లాడుతున్నానని అన్నారు. ఇక మీరే ఆలోచించుకోండి అని ప్రజలకు పిలుపునిచ్చారు. గాంధీభవన్ లో శుక్రవారం బిసి కులగణన, ఎస్సీవర్గీకరణపై పార్టీ నేతలకు పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సదస్సులో పాల్గొన్న ఆయన మోదీపై, కేసీఆర్ కుటుంబపై తీవ్ర ఆరోపణలు చేశారు. తెలంగాణకు ఉద్దేశపూర్వకంగా అన్యాయం చేస్తున్న మోదీపై యుద్ధానికి నేను సిద్ధం.. మీరంతా సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

మిగతా 3లో




### కార్యకర్తగా మిగిలేందుకు సిద్ధం
"తాను ఆఖరి రెడ్డి సీఎంను అయినా ఫర్వాలేదని రేవంత్ రెడ్డి తెలిపారు. తమ నాయకుడు ఇచ్చిన మాట నిలబెట్టేందుకు క్రమక్షశిణ కలిగిన ముఖ్యమంత్రిగా బాధ్యత తీసుకున్నానని ఇది తన నిబద్ధత అని, కులగణన తన కోసం, తన పదవి కోసం చేయలేదని అన్నారు. త్యాగానికి సిద్ధపడే కులాల లెక్కలు పక్కాగా తేల్చామని, తమ నాయకుడి ఆదర్శం నిలబెట్టేందుకు తాను కార్యకర్తగా మిగిలేందుకు సిద్ధమని అన్నారు.

## సాగు నీటి కోసం మరో పోరాటం
సంగమేశ్వర, బసవేశ్వర ప్రాజెక్టులను నిర్వీర్యం చేసిన కాంగ్రెస్

ఎత్తిపోతల పథకాలను పూర్తి చేసేదాక వదలం

మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు స్పష్టీకరణ



**మహా, హైదరాబాద్:** సాగు నీటి కోసం మరో పోరాటానికి సిద్ధమని మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత సంగమేశ్వర, బసవేశ్వర ఎత్తిపోతల పథకాల పనులు ప్రశ్నార్థకంగా మారాయన్నారు. ఈ నేపథ్యంలో అనుసరించాల్సిన కార్యాచరణపై శుక్రవారం సంగారెడ్డి జిల్లా ముఖ్య నాయకులతో భేటీ అయ్యారు.

మిగతా 2లో



### రేవంత్ రెడ్డికి పోయేకాలం వచ్చింది
- మోదీని తిడితే ఏమైతుందో కేసిఆర్ కి తెలిసింది.. త్వరలో రేవంత్ కి తెలుస్తుంది
- మోదీతో గోక్కోవడం అంటే ధర్మంతో గోక్కోవడమే
- ఎంపీ ఈటల రాజేందర్ ఫైర్

వివరాలు 2లో

## మనమే నెంబర్ వన్
### దక్షిణాదిలోనే తాగుబోతులు ఎక్కువ
దేశంలో నెంబర్ వన్ తాగుబోతులున్న రాష్ట్రం తెలంగాణ

పార్లమెంట్ వేదికగా కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి అనుప్రియ సమాధానం

గతంతో పోలిస్తే సంఖ్య తగ్గినా తెలుగు రాష్ట్రాలే తోపులు

లిక్కర్ వాడకంలో వీర కిషోరాలు తెలుగు రాష్ట్రాలే



**హైదరాబాద్, మహా:** మనం నెంబర్ వనే. పార్లమెంట్ వేదికగా మన ఘనత చెప్పేశారు. నార్త్ కంటే సౌత్ తోపు. ఎక్కువ మంది తాగేవాళ్లు మన దక్షిణాదిలోనే ఎక్కువున్నారు. గత కొంత కాలంగా తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ లో తాగేవారి సంఖ్య తగ్గినా, మన ర్యాంక్ మాత్రం వేరే లెవెల్, వీర లెవల్లో తాగేవాళ్ల సంఖ్యలో మన తెలుగు రాష్ట్రాలే ముందు వరుసలో ఉన్నాయి. భారత దేశంలో అందులో దక్షిణాది రాష్ట్రాల వాళ్లే ఎక్కువ తాగుతున్నారనే విషయం తాజాగా కేంద్రం పార్లమెంట్ లో వెల్లడించింది. లిక్కర్ వాడకంలో సౌత్ టాప్ లో ఉంది.

మిగతా 2లో



## సాగు నీటి కోసం
# మరో పోరాటం

**సంగమేశ్వర, బసవేశ్వర ప్రాజెక్టులను నిర్వీర్యం చేసిన కాంగ్రెస్**

ఎత్తిపోతల పథకాలను పూర్తి చేసేదాకా వదలం

మాజీమంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు స్పష్టీకరణ



(మొదటిపేజీ తరువాయి)

ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు సునీతా లక్ష్మారెడ్డి, చింతా ప్రభాకర్, మాణిక్ రావు, మాజీ ఎమ్మెల్యేలు భూపాల్ రెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ శివ కుమార్, మాజీ జెడ్పీ చైర్మన్ జైపాల్ రెడ్డి, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం సంగమేశ్వర, బసవేశ్వర సాగునీటి ప్రాజెక్టులను కాంగ్రెస్ నిర్వీర్యం చేసిందని మండిపడ్డారు. ఆ ఎత్తిపోతల పథకాలను పూర్తి చేసేదాకా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎండగడతామన్నారు. ఇందుకు జహీరాబాద్, సంగారెడ్డి, నారాయణ ఖేడ్, అందోల్ నియోజకవర్గాల బీఆర్ఎస్ కార్యకర్తలను సమాయత్తం చేయాలన్నారు.

**కేసీఆర్ ఆకాంక్షను నెరవేర్చుదాం..**

4 లక్షల ఎకరాలకు సాగునీరు అందించేందుకు ఆరాటపడిన కేసీఆర్ ఆకాంక్షను నెరవేర్చుదామన్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆదేశాల మేరకు త్వరలో చేసే పోరాటంపై ఈ సమావేశంలో చర్చించామని తెలిపారు. సంగమేశ్వర, బసవేశ్వర ప్రాజెక్టు పనులను వెంటనే పూర్తి చేయాలనే డిమాండ్‌తో ఆ ప్రాజెక్టుల నిర్దేశిత ఆయకట్టు ప్రాంతాల్లో బీఆర్ఎస్ పార్టీ నిరసన కార్యక్రమాలు చేపడుతుందని హరీశ్‌రావు తెలిపారు. అధికారంలోకి వచ్చి 14నెలలు గడుస్తున్నా కాంగ్రెస్ పార్టీ ఆ ప్రాజెక్టుల వైపు తొంగి కూడా చూడలేదని ఆరోపించారు. దీంతో సంగారెడ్డి జిల్లా నారాయణ్ ఖేడ్, ఆందోల్, సంగారెడ్డి, జహీరాబాద్ నియోజకవర్గ ప్రజల సాగు నీరు కలగానే మారింది.

ప్రభుత్వంలో కదలిక తెచ్చి, ప్రాజెక్టులు పూర్తి చేయించి, దాదాపు 4 లక్షల ఎకరాలకు సాగునీటిని అందించేందుకు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సంగమేశ్వర, బసవేశ్వర సాగునీటి ప్రాజెక్టులపై పోరాటానికి సిద్ధం అని తెలిపారు.

# మనమే నెంబర్ వన్

**దక్షిణాదిలోనే తాగుబోతులు ఎక్కువ**

**దేశంలో నెంబర్ వన్ తాగుబోతులున్న రాష్ట్రం తెలంగాణ**

**పార్లమెంట్ వేదికగా కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి అనుప్రియ సమాధానం**

**గతంతో పోలిస్తే సంఖ్య తగ్గినా తెలుగు రాష్ట్రాలే తోపులు**

**లిక్కర్ వాడకంలో వీర కిషోరాలు తెలుగు రాష్ట్రాలే**

(మొదటిపేజీ తరువాయి)



అందులో తెలంగాణ నెంబర్ వన్ ప్లేస్ లో ఉంది. తెలంగాణ ప్రజల్లో ఎక్కువ మంది లిక్కర్ తాగుతున్నట్టు కేంద్రం గణాంకాలు చెబుతున్నాయి. అదే టైమ్‌లో తెలుగు రాష్ట్రాలైన తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ లో మద్యం సేవించే వారి సంఖ్య గతంలో కంటే గణనీయంగా తగ్గింది. దక్షిణ భారత దేశంలో తెలంగాణ రాష్ట్రంలోనే ఎక్కువ మంది మద్యం సేవిస్తున్నట్టు సెంట్రల్ హెల్త్ మినిస్ట్రీ తెలిపింది. ఈ సందర్భంగా కేంద్ర ఆరోగ్య శాఖ సహాయ మంత్రి అనుప్రియా పటేల్ రాజ్యసభలో ఓ ప్రశ్నకు ఆన్సర్ ఇచ్చారు. 201516 జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే4 ప్రకారం ఏపీలో 34.9 శాతం మంది, తెలంగాణలో 53.8 శాతం మంది పురుషులు మద్యం తాగేవారున్నరని తెలిపారు. 201921 నాటి 5వ సర్వే నివేదిక ప్రకారం తెలంగాణలో 50 శాతం.. ఆంధ్ర ప్రదేశ్ లో ఈ సంఖ్య 31.2 శాతానికి తగ్గిందని తన నివేదికలో తెలిపింది. దేశ వ్యాప్తంగానూ మద్యం సేవించే మగవారి జాతి సగటు సంఖ్య 29.2 శాతం నుంచి 22.4 శాతానికి తగ్గిందన్నారు. ఇదో మంచి శుభ పరిణామన్నారు. గతంలో ముఖ్యమంత్రి కూతురుగా ఉన్న తెలంగాణ ఎమ్మెల్సీ కవిత లిక్కర్ పాలసీ వ్యవహారంలో చేసిన దందా దేశవ్యాప్త సంచలనం కాగా, ఆమె దాదాపు ఐదు మాసాలు జైల్లోనే ఉంది. తెలంగాణలో లిక్కర్ ప్రాధాన్యం తాజా గణాంకాలు చెబుతున్నా, ప్రస్తుతం లిక్కర్ వినియోగిస్తున్న వారి సంఖ్య దాదాపు 4శాతం తగ్గినట్లు పేర్కొంటున్నారు.

# కేంద్రంపై ఒత్తిడి తెద్దాం

## 42 శాతం రిజర్వేషన్ సాధిద్దాం

దీని కోసం అన్ని పార్టీలను కలుపుకుపోవాలి.. కులగణన వెనుక పెద్ద కుట్ర

ప్రతి గ్రామంలోనూ జనాభాను తగ్గించేశారు

తప్పులు సరిచేసి బీసీలకు న్యాయం చేయాలి.. మాజీ మంత్రి తలసాని

సీఎం రేవంత్‌కు మాజీ మంత్రి తలసాని సూచన



**హైదరాబాద్, మహా:** కుల గణనను కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర పూరిత కార్యక్రమంగా మార్చేసిందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస యాదవ్ మండిపడ్డారు. అందుకే తమతో పాటు అన్ని బీసీ సంఘాలు కూడా మళ్లీ సర్వే చేయాలని డిమాండ్ చేస్తున్నాయన్నారు. తెలంగాణ భవన్‌లో నేడు ఆయన మీడియాతో మాట్లాడుతూ.. గ్రామాల్లో, పట్టణాల్లో సర్వే ఎక్కడా సరైన రీతిలో జరగలేదని, అరవై లక్షల జనాభాను తక్కువ చేసి చూపారని అన్నారు. ఎన్నికల ఓటర్ లిస్ట్ ప్రకారం చూసినా కులగణన లెక్కలు తప్పు అని తేలిపోయిందన్నారు. జనాభా తక్కువుంటే కేంద్ర నిధులు తక్కువగా వస్తాయన్న సోయి కూడా ప్రభుత్వం మరిచిపోయిందన్నారు. నియోజకవర్గాల డీలిమిటేషన్‌లో జనసంఖ్య తక్కువ ఉంటే రాష్ట్రానికి అన్యాయం జరుగుతుందన్నారు. శాస్త్రీయంగా సర్వే జరిపితే వాస్తవాలు బయటకు వస్తాయని తలసాని పేర్కొన్నారు. కులగణన చేసి రేవంత్ చేతులు దులుపుకుంటే తాము చూస్తు ఊరుకోబోమని అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై అసెంబ్లీలో చట్టబద్దత చేస్తే లాభం లేదని, కేంద్రం నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందన్నారు. దీని కోసం అన్ని పార్టీలను కలుపుకుని కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని రేవంత్‌కు సూచించారు. కేసీఆర్ గతంలోనే బీసీలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ల కోసం అసెంబ్లీ తీర్మానం చేశారని గుర్తు చేశారు. బీసీలు అడుక్కు తినేవాళ్లు కాదని, తామెంతో తమకంత అని బీసీలు నినదిస్తున్నారన్నారు.

**17న కేసీఆర్ జన్మదిన వేడుకలు**

ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం కేసీఆర్ అలుపెరుగని పోరాటం చేశారని, రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రిగా దేశానికే ఆదర్శంగా తెలంగాణను తీర్చిదిద్దారని, ఆయన పుట్టిన రోజు సందర్భంగా ఈ నెల 17న పార్టీ కేంద్ర కార్యాలయంలో ప్రత్యేక వేడుకలు నిర్వహిస్తున్నామని, కేక్ కటింగ్‌తో పాటు కేసీఆర్ జీవిత విశేషాలతో ప్రత్యేక సీడీని ఈ సందర్భంగా విడుదల చేస్తున్నామని, ప్రత్యేక కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నామని తలసాని వెల్లడించారు. ఈ కార్యక్రమాలను బీఆర్ఎస్ కార్యకర్తలు విజయవంతం చేయాలని కోరారు.

## అమెరికా-భారత్ కోసం
# అద్భుతమైన వాణిజ్య ఒప్పందాలు



**మహా :** అమెరికాభారత్ కోసం అద్భుతమైన వాణిజ్య ఒప్పందాలు చేసుకుంటున్నామని డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. 'తర్వలోనే ఓ భారీ ఒప్పందాన్ని ప్రకటిస్తాం. అమెరికాలో ఉత్పత్తి అయ్యే చమురు, గ్యాస్‌ను భారత్ మరింతగా కొనుగోలు చేస్తుంది. ఈ ఏడాది నుంచి భారత్‌కు మిలిటరీ ఉత్పత్తులు విక్రయాలను పెంచుతాం. ఎఫ్35 స్టెల్త్ ఫైటర్ జెట్లను కూడా విక్రయించేందుకు సిద్ధంగా ఉన్నాం' అని ట్రంప్ వెల్లడించారు. ప్రధాని నరేంద్ర మోదీ రెండురోజుల అమెరికా పర్యటనలో భారత్‌అమెరికా మధ్య ద్వైపాక్షిక బంధాలు మరింత బలపడేలా రెండు దేశాల నేతలు వాణిజ్యం, రక్షణ, సాంకేతికత సహా కీలక రంగాలపై చర్చలు జరిపారు. కీలక ఒప్పందాలు కూడా చేసుకున్నారు.

**ఇది యుద్ధాల శకం కాదు - ప్రధాని మోదీ**

ఇరు దేశాల మధ్య పరస్పర ప్రయోజనకరమైన వాణిజ్య ఒప్పందం తర్వలోనే జరుగుతుందని ఈ సందర్భంగా ప్రధాని మోదీ పేర్కొన్నారు. అమెరికాలో చమురు, గ్యాస్ వాణిజ్యంపైనా దృష్టిపెడతాం. 2030 నాటికి 500 బిలియన్ డాలర్ల ద్వైపాక్షిక వాణిజ్యమే మా లక్ష్యమని తెలిపారు. రష్యాఉక్రెయిన్ యుద్ధం, పశ్చిమాసియా ఉద్రిక్తలపైనా మోదీ మాట్లాడారు. యుద్ధం విషయంలో భారత్‌ది తటస్థ వైఖరి కాదని, మేం శాంతి వైపు నిలబడుతామని తెలిపారు. ఇది యుద్ధాల శకం కాదని ఇదివరకే రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు చెప్పినట్లు పేర్కొన్నారు. ఉద్రిక్తతలను ఆపడానికి ట్రంప్ తీసుకుంటున్న చర్యలకు మద్దతిస్తున్నామని మోదీ వెల్లడించారు.

**వలసదారులకు నో ప్రాబ్లమ్**

వలసదారుల అంశంపైనా ఇరు దేశాధినేతలు చర్చించారు. చట్టవిరుద్ధంగా అగ్రరాజ్యంలో నివసిస్తున్న భారతీయులను స్వదేశానికి తీసుకొస్తామని ప్రధాని మోదీ ప్రకటించారు. ఒక దేశంలోకి చట్టవిరుద్ధంగా ప్రవేశించిన వారికి అక్కడ నివసించే హక్కు ఉండదని, ఈ విధానం ప్రపంచమంతటికీ వర్తిస్తుందని తెలిపారు. 'యువత, పేదరికంలో ఉన్న వారు మోసపూరితంగా వలసదారులుగా మారుతున్నారు. డబ్బు, ఉద్యోగాల ఆశజూపి కొంతమంది వీరిని మోసం చేస్తున్నారు. అలా వారికి తెలియకుండానే మానవ అక్రమరవాణా కూపంలోకి వెళ్తున్నారు. ఈ దారుణాలను సమూలంగా నిర్మూలించాల్సిన అవసరం ఉంది. ఈ ప్రయత్నాల్లో భారత్‌కు ట్రంప్ పూర్తి సహకారం అందిస్తారని ఆశిస్తున్నాం' అని మోదీ వెల్లడించారు.

# మోదీ మోదీనే..

## షాకులు షాకులే

**ట్రంప్ రూల్స్ ఛేంజ్ తో భారతీయులకు వీసా కష్టాలు**

**మహా:** ట్రంప్ ఓ వైపు మోదీతో స్నేహం చేస్తూనే.. భారతీయులకు షాక్ ల మీద షాకులిస్తూనే ఉన్నారు. తమ్ముడు.. తమ్ముడే అన్నట్లు అగ్రరాజ్యాధినేత రూల్స్ ఛేంజ్ తో వీసా రెన్యువల్ చేయాలనుకునే వారికి షాక్ తగలనుంది. వీసాల పునరుద్ధరణ కోసం తీసుకొచ్చిన 'డ్రాప్‌బాక్స్' నిబంధనలను అగ్రరాజ్యం కఠినతరం చేసింది. ఇకపై ఈ విధానం కింద గత 12 నెలల్లో గడువుతీరిన వీసాలను మాత్రమే ఇంటర్వ్యూ లేకుండా రెన్యువల్ చేసుకునే అవకాశం ఉంటుంది. అంతకుముందు 48 నెలల కాలానికి ఈ సదుపాయం అందుబాటులో ఉండేది. తాజా నిబంధనలను తక్షణమే అమల్లోకి తెచ్చినట్లు తెలుస్తోంది. అయితే దీనిపై అధికారికంగా ఎలాంటి ప్రకటన వెలువడలేదు. ఇప్పటికే వీసా అప్లికేషన్ కేంద్రాల్లో కొత్త రూల్స్ను అమలు చేస్తున్నట్లు జాతీయ మీడియా కథనాలు పేర్కొంటున్నాయి. తాజా నిబంధనలతో హెచ్1బీ సహా బీ1/బీ2 వంటి నాన్ ఇమిగ్రెంట్ వీసాదారుల దరఖాస్తులపై తీవ్ర ప్రభావం పడనుంది. వీరు వీసా రెన్యువల్ కోసం సుదీర్ఘకాలం వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొనే అవకాశం ఉంటుంది. ఇప్పటివరకు ఉన్న నిబంధన ప్రకారం గత 48 నెలల్లో వీసా గడువు ముగిసినవారు రెన్యువల్ కోసం డ్రాప్‌బాక్స్ విధానంలో దరఖాస్తు చేసుకునేవారు. అలాంటివారికి ఎలాంటి ఇంటర్వ్యూ ఉండేది కాదు. ఇప్పుడీ నిబంధనను మారుస్తూ గత 12 నెలల్లో వీసా గడువు ముగిసినవారికి మాత్రమే డ్రాప్‌బాక్స్‌లో రెన్యువల్ చేసేందుకు అనుమతి ఇస్తున్నారు. అంటే వీసా గడువు తీరి సంవత్సరం దాటినవారు రెన్యువల్ కోసం మళ్లీ వ్యక్తిగతంగా ఇంటర్వ్యూలకు హాజరవ్వాల్సిందే అన్నమాట!

**మళ్లీ పాత రూల్స్**

కొవిడ్ ముందు వరకు ఇంటర్వ్యూ లేకుండా వీసా పునరుద్ధరణ కోసం ఈ 12 నెలల నిబంధనే అమల్లో ఉండేది. ఆ తర్వాత వీసా మంజూరు, రెన్యువల్‌కు పడుతున్న సమయాన్ని దృష్టిలో పెట్టుకొని 2022లో ఈ 'డ్రాప్‌బాక్స్' విధానాన్ని తీసుకొచ్చారు. అప్పటినుంచి గత 48 నెలల్లో గడువు పూర్తయిన వారు కూడా ఇంటర్వ్యూ లేకుండా రెన్యువల్‌కు దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించారు. ఇప్పుడు ట్రంప్ సర్కారు దీన్ని మళ్లీ పాత పద్ధతిని తీసుకురానున్నట్లు తెలుస్తోంది.

**భారతీయులకే పెద్ద షాక్**

వీసాల పునరుద్ధరణ కోసం తీసుకొచ్చిన 'డ్రాప్‌బాక్స్' నిబంధనల మార్పులతో భారతీయ దరఖాస్తుదారులకు వీసా రెన్యువల్ మరింత ఆలస్యం కానుంది. ఇప్పటికే దిల్లీ, ముంబయి వంటి ప్రధాన నగరాల్లో బీ1/బీ2 వంటి వీసా దరఖాస్తుదారులు ఇంటర్వ్యూ అపాయింట్‌మెంట్ల కోసం 440 రోజులకు పైగా వేచి ఉంటున్నారు. ఇప్పుడు మరింత ఎక్కువమంది ఇంటర్వ్యూలకు వస్తే ఈ వీసాల జారీ ఇంకా ఆలస్యం అయ్యే అవకాశం ఉంది. డ్రాప్‌బాక్స్‌పై ఆధారపడుతున్న బిజినెస్ ట్రావెలర్స్, వృత్తినిపుణులు వీసాల (హెచ్1బీ) పునరుద్ధరణకు ఇంటర్వ్యూ స్లాట్ల కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది.



## రాహుల్ గాంధీది ఏ కులమో చెప్పాలి

- **సామాజిక బహిష్కరణ చేయడానికి రేవంత్ రెడ్డి ఎవరు?**
- **సీఎం రేవంత్ వ్యాఖ్యలకు ఎంపీ రఘునందన్ కౌంటర్**

**హైదరాబాద్, మహా :** ప్రధాని నరేంద్ర మోదీ కులంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై బీజేపీ కీలక నేత, మెదక్ ఎంపీ రఘునందన్ రావు స్పందించారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి.. ముందు రాహుల్ గాంధీది ఏ కులమో చెప్పాలని డిమాండ్ చేశారు. అడ్డగోలుగా మాట్లాడిన వాళ్లందరూ చరిత్రలో కలిసిపోయారని, రేవంత్ రెడ్డి మాటల్లో చేతగానితనం కనిపిస్తోందంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కులగణనలో పాల్గొనాలని చట్టంలో ఉందా? అని ప్రశ్నించారు. సామాజిక బహిష్కరణ చేయడానికి రేవంత్ రెడ్డి ఎవరు? అని ప్రశ్నించారు. అసలు మోదీ గురించి మాట్లాడే నైతిక హక్కు రేవంత్ రెడ్డికి లేదని, ప్రధాని మోదీ కేబినెట్‌లో 17 మంది బీసీ మంత్రులు ఉన్నారని.. రేవంత్ రెడ్డి కేబినెట్‌లో ఉన్నది ఇద్దరే ఇద్దరు బీసీ మంత్రులు అని ఎద్దేవా చేశారు. ఏదైనా మాట్లాడే ముందు ఒకటికి రెండుసార్లు ఆలోచించుకోవాలని హితవు పలికారు. మోదీ కులం ఓసీ నుంచి బీసీకి వచ్చిందని రేవంత్ రెడ్డి ఇప్పుడే కనిపెట్టినట్లు మాట్లాడుతుంటే నవ్వొస్తుందన్నారు.

# రవాణా సేవలో ఇబ్బందులు తలెత్తొద్దు


పాఠశాలల్లోనూ రోడ్ సేఫ్టీపై

అవగాహన కల్పించాలి: మంత్రి పొన్నం ప్రభాకర్

కొత్తగా నియామకమైన ఆర్టీఏ సభ్యులకు దిశానిర్దేశం



**మహా, హైదరాబాద్:** రవాణా సేవలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని మంత్రి పొన్నం ప్రభాకర్ కొత్తగా నియామకమైన ఆర్టీఏ సభ్యులకు సూచించారు. నూతనంగా నియమితులైన ఆర్టీఏ (నాన్ ఆఫీషియల్) సభ్యులను శుక్రవారం మంత్రి పొన్నం ప్రభాకర్ అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు. కొత్తగా నియామకమైన వారితో సచివాలయం లోని తన కార్యాలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇప్పటి వరకు 24 మందికి ఆర్టీఏ సభ్యులుగా అధికారిక నియామక పత్రాలు వచ్చాయని, మిగిలిన వారికి కూడా త్వరలోనే అధికారిక ఉత్తర్వులు వస్తాయని తెలిపారు. కొత్తగా నియామకమైన ఆర్టీఏ సభ్యులు ప్రజల సౌకర్యార్థం, రవాణా సేవల్లో వారికి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. రవాణా శాఖ అధికారులతో సమన్వయం చేసుకొని ప్రభుత్వ పాఠశాలల్లో చిల్డ్రన్ రోడ్ సేఫ్టీ అవేర్నెస్ పార్క్ లు ఏర్పాటు చేయాలని సూచించారు. 63 రవాణా శాఖ కార్యాలయాల్లో 31 కార్యాలయాలకు భవనాలు నిర్మించాల్సి ఉందని, ఎనిమిది ప్రాంతాల్లో రవాణా శాఖ కార్యాలయాలకు స్థలాలు ఉన్నాయని, ఇతర కార్యాలయాల్లో స్థలాల కోసం జిల్లా కలెక్టర్, స్థానిక శాసన సభ్యులతో సమన్వయం చేసుకుంటూ ల్యాండ్ కేటాయించేలా చొరవ తీసుకోవాలని సూచించారు. సభ్యులు రవాణా శాఖ గౌరవాన్ని పెంచేలా పని చేయాలని, వారానికి రెండు స్కూల్‌లలో ట్రాఫిక్ అవేర్నెస్ పై అవగాహన కల్పించాలని సూచించారు. సమావేశంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్, రవాణా శాఖ కమిషనర్ సురేంద్ర మోహన్, ఆర్టీఏ మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు.



## హైకోర్టుకు ముగ్గురు శాశ్వత న్యాయమూర్తులు

- **ప్రమాణం చేయించిన సీజే సుజయ్ పాల్**
- **సుప్రీంకోర్టు కొలీజియం సిఫారసులను పరిగణనలోకి తీసుకుని కేంద్రం నిర్ణయం**

**హైదరాబాద్, మహా:** తెలంగాణ హైకోర్టులో అదనపు న్యాయమూర్తులుగా పని చేస్తున్న ముగ్గురు శాశ్వత న్యాయమూర్తులుగా నియామమయ్యారు. జస్టిస్ లక్ష్మీనారాయణ అలిశెట్టి, జస్టిస్ అనిల్‌కుమార్ జూకంటి, జస్టిస్ సుజనను శాశ్వత న్యాయమూర్తులుగా నియమిస్తూ కేంద్రం ఉత్తర్వులు జారీ చేసింది. వారితో హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజయ్ పాల్ శుక్రవారం ప్రమాణస్వీకారం చేయించారు. ముగ్గురు న్యాయమూర్తులు 2023 జులై 31న అదనపు న్యాయమూర్తులుగా బాధ్యతలు చేపట్టారు. వీరిని శాశ్వత న్యాయమూర్తులుగా నియమించేందుకు ఇటీవల సుప్రీంకోర్టు కొలీజియం సిఫారసు చేసింది. సుప్రీంకోర్టు కొలీజియం సిఫారసులను పరిగణనలోకి తీసుకున్న కేంద్రం ఆ ముగ్గురిని శాశ్వత న్యాయమూర్తులుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీచేసింది. ఈ క్రమంలో మొదటి కోర్టు హాలులో తాతాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజయ్ పాల్ ప్రమాణస్వీకారం చేయించారు.

# రేవంత్ రెడ్డికి పోయేకాలం వచ్చింది

**మోదీని తిడితే ఏమైతుందో కేసీఆర్ కి తెలిసింది.. త్వరలో రేవంత్ కి తెలుస్తుంది**

**మోడీతో గొక్కోవడం అంటే ధర్మంతో గోక్కోవడమే: ఎంపీ ఈటల రాజేందర్ ఫైర్**



**హైదరాబాద్, మహా:** రేవంత్ రెడ్డికి పోయే కాలం వచ్చి ప్రధాని మోదీని తిడుతున్నారని, మోదీని తిడితే ఏమైతుందో కెసిఆర్ కి తెలిసింది.. త్వరలో రేవంత్ కి తెలుస్తుందంటూ బిజెపి ఎంపీ ఈటల రాజేందర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. మోదీపై గాంధీభవన్ లో సీఎం చేసిన వ్యాఖ్యలపై ఈటల స్పందించారు. భారత దేశంలో ఆసేతు హిమాచలం మోదీని విశ్వసించని ప్రేమించని వారు లేరని, పేదరికం నుండి వచ్చిన వాడిని.. పేదల బాధలు అన్నీ తెలుసని అన్నారు. గతంలో కేసీఆర్ కూడా కళ్ళు నెత్తికి ఎక్కి మోదీ గీడీ అని మాట్లాడారని, ఇప్పుడు రేవంత్ డిల్లీకి పోయి మోదీ ని మా పెద్దన్న అంటాడు. కేంద్ర సాకారం కావాలి అంటారు. ఇక్కడికి వచ్చి ప్రగల్భాలు పలుకుతున్నారని విమర్శించారు. మోదీ కులాలకు అతీతమని, భారత జాతి ఆత్మగౌరవం ప్రపంచ పటం మీద నిలబెడుతున్న వ్యక్తి అన్నారు. ఆయన మీద విమర్శ చేస్తే ప్రజలు గతంలో వారికి చెప్పిన బుద్దే మీకు చెప్తారని, మోడీతో గొక్కోవడం అంటే ధర్మంతో, ప్రజలతో గోక్కోవడమే అని అన్నారు.



# ప్రధాని మోదీ బీసీ కాదు

(మొదటిపేజీ తరువాయి)

మోడీపై యుద్ధం కోసం త్వరలో కార్యాచరణ రూపొందిస్తామని అన్నారు. నిధులు బిహార్, గుజరాత్ కేనా.. మెట్రో నిర్మాణం, మూసీ ప్రక్షాళనకు నిధులు ఇవ్వలేదు.. దీనికి కిషన్ రెడ్డి, బండి సంజయ్ సమాధానం చెప్పాలని సీఎం రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. తెలంగాణలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాం. పేదల ఆత్మగౌరవం కోసం ఇళ్లు కట్టిస్తున్నాం. డబుల్ బెడ్‌రూమ్ పేరుతో కేసీఆర్ ప్రజలను మోసం చేశారు. ఆయన మోసం చేశారు కాబట్టే ప్రజలు మనకు అధికారం ఇచ్చారు. స్థానిక సంస్థల్లో యూత్ కాంగ్రెస్‌కు ఎక్కువ ప్రాధాన్యం ఉంటుంది. పార్టీ కోసం పనిచేసే వారికే పదవులు ఇస్తాం. ఫ్లెక్సీలు కట్టి దండాలు పెట్టేవారికి పదవులు రావు. ఢిల్లీ నుంచి కాదు.. గల్లీ నుంచి వచ్చిన వారికే పదవులు ఇస్తాం. దేశంలోనే ఎవరూ చేయనంత రుణమాఫీ తెలంగాణ రైతాంగానికి చేశాం.



## యూత్ కోలాహలం

గాంధీ భవన్ లో యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివచరణ్ రెడ్డి, ఉపాధ్యక్షుడు మిట్టపల్లి వెంకటేష్ బాధ్యతలు స్వీకరించిన కార్యక్రమం కోలాహలంగా జరగ్గా, సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి, పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ తో పాటు ముఖ్యనేతలంతా పాల్గొన్నారు.

### కేసీఆర్ బలిసి సర్వేలో పాల్గొనలేదు

కులగణన, ఎస్సీ వర్గీకరణపై పక్కాగా చేసిన మా లెక్కను తప్పంటారా. కేసీఆర్ ఒక్క రోజే సర్వే చేసి కాకిలెక్కలు చూపించారు. చెట్ల మీద విస్తరాకులు కుట్టినట్టుగా గతంలో సర్వే చేశారు. తెలంగాణలో జీవించే హక్కు కేసీఆర్‌కు లేదు. గ్యాంబ్లర్స్ అంతా బీఆర్ఎస్‌లోనే ఉన్నారు. కేటీఆర్, హరీష్, కవిత, పోచంపల్లి శ్రీనివాసరెడ్డి గ్యాంబ్లర్స్. కులాల లెక్కలు ఎప్పటికీ తేలకూడదనే ఆ పార్టీ నేతలు పన్నాగం పన్నుతున్నారు. కేసీఆర్ లాంటి వాళ్లు తెలిసి, బలిసి సర్వేలో పాల్గొనలేదు. జనాభా లేకపోయినా రావులంతా పదవులు పంచుకున్నారు. బీసీలు ఆ లెక్కలు అడుగుతారనే అడ్డుకుంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన కులగణన నా కోసం కాదు. మా నాయకుడు రాహుల్ గాంధీ ఆదేశాలమేరకు క్రమశిక్షణ కలిగిన సీఎంగా కులగణన చేయిచాం. దొంగ లెక్కలు చెప్పాలనుకుంటే మా కులాన్ని ఎక్కువ చూపించేవాళ్లం. బీసీ కులగణనకు రెండో విడత కూడా అవకాశం ఇచ్చాం అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

### సామాజిక బహిష్కరణే కేసీఆర్ కు శిక్ష

కులగణన పై ప్రణాళిక ప్రకారమే ముందుకెళ్తాం.. రాష్ట్రంలో కులగణన పారదర్శకంగా చేశాం.. మైనార్టీల లెక్క ఎలా తీశామని కొందరు ప్రశ్నిస్తున్నారు.. బీసీఈ గ్రూప్ కింద 4 శాతం రిజర్వేషన్ ఉంది కాబట్టే మైనార్టీల లెక్క తీశామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కులగణనపై విపక్షాలది దుష్ప్రచారం మాత్రమే . ప్రభుత్వం నిర్వహించిన సర్వేలో పాల్గొనని కేసీఆర్‌కు తెలంగాణ సమాజంలో జీవించే హక్కు కూడా లేదని సీఎం రేవంత్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు. కులగణనలో వివరాలు నమోదు చేసుకోకపోతే మాజీ సీఎం కేసీఆర్, బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, హరీష్ రావులకు సామాజిక బహిష్కరణ శిక్షే అని, వారి ఇంటి ముందు మేలుకొలుపు డప్పులు కొట్టాలని బీసీ సంఘాలకు రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. జనాభా లెక్కలు చెప్పని కేసీఆర్‌కు తెలంగాణలో జీవించే హక్కు లేదని పేర్కొన్నారు. కులగణన సర్వే రెండో విడత అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు

### కేంద్ర ప్రభుత్వం కులగణన చేయాలి

కులగణన సర్వేలో ఎలాంటి పొరపాట్లు జరగలేదని, ఇప్పుడు కులగణన సర్వేను తప్పు పడితే బీసీలు శాశ్వతంగా నష్టపోతారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. దేశం మొత్తం కూడా కులగణన సర్వే జరగాలని పార్లమెంట్‌లో ప్రధాని నరేంద్ర మోదీని రాహుల్‌గాంధీ నిలదీశారని, ఈ సర్వే జరగకూడదని మోదీ, కేసీఆర్ కలిసి కుట్ర చేస్తున్నారని విమర్శించారు. నరేంద్రమోదీ పుట్టుకతో బీసీ కులస్థుడు కాదని, గుజరాత్ సీఎం అయ్యాక ఆయన కులాన్ని బీసీ జాబితాలో చేర్చుకున్నారని ఆరోపించారు. సర్టిఫికెట్ ప్రకారం మాత్రమే మోదీ బీసీ వ్యక్తి అని, ఆయన వ్యక్తిత్వం మాత్రం అగ్ర కులమని అన్నారు. కులగణన జరిగితే చట్ట ప్రకారం రిజర్వేషన్లు సాధించుకోవచ్చని వెల్లడించారు. అధికారిక లెక్కలు ఉంటే బీసీల రిజర్వేషన్లు పెంచాలని సుప్రీంకోర్టు కూడా చెప్పొచ్చని పేర్కొన్నారు. జనాభా లెక్కలు జరిగేటప్పుడు కేంద్ర ప్రభుత్వం కులగణన కూడా చేయాలని కోరారు.

### దండాలు పెట్టేవారికి కాదు.. పనిచేసేవారికే పదవులు

ఫ్లెక్సీలు కట్టి దండాలు పెట్టేవారికి పదవులు రావు. ఢిల్లీ నుంచి కాదు.. గల్లీ నుంచి వచ్చిన వారికే పదవులు ఇస్తాం. దేశంలోనే ఎవరూ చేయనంత రుణమాఫీ తెలంగాణ రైతాంగానికి చేశాం. భూమి లేని వారికీ రూ.12 వేలు ఇస్తున్నాం. 55 వేల ఉద్యోగాలు భర్తీ చేసి చూపించాం. ప్రజల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాం. ప్రభుత్వ సంక్షేమ పథకాలను యూత్ కాంగ్రెస్ నేతలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి. ఎన్నికల్లో డబ్బుతో ఎవరూ గెలవలేరు. మేము ప్రజాభిమానంతో గెలిచాం. డబ్బులే గెలిపిస్తాయంటే కేసీఆర్‌కు 100 సీట్లు వచ్చి ఉండేవి. కొడితే గట్టిగా కొడతామని కేసీఆర్ అంటున్నారు. కేసీఆర్‌ను కొట్టాలంటే కేటీఆర్, కవిత, హరీశ్‌నే కొట్టాలి. కేసీఆర్‌ను కేటీఆర్ ఓడించారు, కేజ్రీవాల్‌ను కవిత ఓడించింది. కల్వకుంట్ల కుటుంబం అవినీతి చూసే ప్రజలు బుద్ధి చెప్పారు. దేశంలో కులగణన చేసిన ఏకైక ప్రభుత్వం మాది అని సీఎం రేవంత్ అన్నారు. యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు గ్రౌండ్ లో బాగా పనిచేయాలన్నారు. ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత యూత్ కాంగ్రెస్ పై ఉంది. పార్టీ అనుబంధ విభాగాల్లో బాధ్యత తీసుకున్న వారికి ప్రభుత్వంలో స్థానం కలిపిస్తామని ఆనాడు చెప్పాం. 37 కార్పొరేషన్ చైర్మన్ పదవులను అనుబంధ విభాగాలకు అందించాం. కష్టపడితే తప్పకుండా ఫలితం ఉంటుందన్నారు. సమావేశాల్లో ఏఐసీసీ వ్యవహారాల ఇంచార్జ్ దీపా దాస్ మున్షీ, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వర్ రావు, దామోదర రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యేలు,ఎంపీలు,ఎమ్మెల్సీలు డీసీసీ అధ్యక్షులు , ఇంచార్జ్ లు పాల్గొన్నారు.



# యంగ్ ఇండియా స్కూల్స్

## సీఎం రేవంత్‌రెడ్డి కీలక నిర్ణయం

### ప్రతినియోజకవర్గంలో ఏర్పాటుకు చర్యలు
### మంత్రి జూపల్లి, విద్యాశాఖ ఉన్నతాధికారులతో సమీక్ష

**మహా, హైదరాబాద్:** రాష్ట్రంలోని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు విషయమై సీఎం రేవంత్ రెడ్డి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. విద్యాశాఖ ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. మంత్రి జూపల్లి కృష్ణారావు, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు శ్రీనివాస రాజు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి నియోజకవర్గాలలో నిర్మించ తలపెట్టిన యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ స్థలాల సేకరణ, ఇతర వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. వంద నియోజవర్గాల్లో నిర్దేశిత గడువులోగా పనులు పూర్తి చేసేలా ప్రణాళికలు ఉండాలని అధికారులకు ఆదేశించారు. నియోజకవర్గాల్లో స్థలాల కేటాయింపులు పూర్తయిన వాటికి అనుమతులకు సంబంధించిన పనులను వేగంగా పూర్తి చేయాలని ఆదేశాలిచ్చారు. ప్రతిపాదిత స్థలాలు రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటుకు అనువుగా ఉన్నాయో లేదో పరిశీలించాలని సూచించారు. అనువైన స్థలం లేని చోట ప్రత్యామ్నాయ స్థలాన్ని సేకరించాలని తెలిపారు.

## స్థలాల గుర్తింపు ప్రక్రియ వేగిరం చేయాలి

కలెక్టర్లు ఫీల్డ్ విజిట్ చేసి వీలైనంత త్వరగా స్థలాల గుర్తింపు ప్రక్రియ పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణానికి స్థలాల గుర్తింపు ప్రక్రియకు సంబంధించి వారం రోజుల్లో నివేదిక అందించాలన్నారు. ఇప్పటికే స్థల సేకరణ జరిగిన నియోజకవర్గాల్లో యుద్ధ ప్రాతిపదికన పనులు మొదలు పెట్టేలు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. రెండేళ్లలో 105 నియోజకవర్గాల్లో అన్ని రకాల మౌలిక వసతుల వందశాతం పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని రేవంత్ రెడ్డి ఆదేశించారు. వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయంలో ఆ స్థాయి ప్రమాణాలతో, సరైన మౌలిక వసతుల కల్పించాలని, ప్లే గ్రౌండ్, అకాడమిక్ బ్లాక్, ఇతర సౌకర్యాలను భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని ప్రణాళికలు సిద్ధం చేయాలని సీఎం ఆదేశించారు. యూనివర్సిటీ అభివృద్ధికి అవసరమైన నిధులు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.



# చారిత్రాత్మక నిర్ణయాలు ప్రజల్లోకి తీసుకెళ్ళండి

## కార్యకర్తలు అలకవీడి బాధ్యతగా భావించాలి

### మీ మీదే ప్రభుత్వ పథకాల విజయం.. టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్

**హైదరాబాద్, మహా :** కులగణన సర్వే, ఎస్సీ వర్గీకరణన తదితర అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యతను కార్యకర్తలే తీసుకోవాలని, కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కులగణన సర్వే, ఎస్సీ వర్గీకరణ చారిత్రాత్మక నిర్ణయాలని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. శుక్రవారం గాంధీభవన్ లో జరిగిన సమావేశంలో కాంగ్రెస్ పార్టీలోని కొంతమంది కార్యకర్తలు తండ్రి మీద కొడుకు మాదిరిగా అలక బూనిన మాట వాస్తవమని సంచలన వ్యాఖ్యలు చేశారు. వారందరికీ న్యాయం జరిగేలా కృషి చేస్తానని హామీ ఇస్తున్నానన్నారు. కులగణన సర్వే, ఎస్సీ వర్గీకరణన గురించి ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలపై ఉందన్నారు. అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నా.. ప్రజల్లో సరిగ్గా ప్రచారం జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ బాధ్యతను కార్యకర్తలే తీసుకోవాలన్నారు. కులగణన సర్వేను శాస్త్రీయ బద్దంగా ప్రభుత్వం నిర్వహించిందన్నారు. కుల సర్వే పై ప్రతిపక్షాలు పనికట్టుకొని అసత్యాలు ప్రచారం చేస్తున్నయని ఫైర్ అయ్యారు. అభివృద్ధి , సంక్షేమం రెండు కళ్ల సిద్ధాంతతో కాంగ్రెస్ పాలన సాగుతోందన్నారు. స్వాతంత్ర్యం వచ్చాక దేశంలో తొలిసారిగా కులగణన సర్వేను సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి చేసిందన్నారు.




# టీజీ అని గుండెలమీద రాసుకున్న నాయకుడు దేవేందర్ గౌడ్

## విజయ తెలంగాణ పుస్తకావిష్కరణ సభలో సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, మహా:** ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ సమయంలో తెలంగాణ అంటే షార్ట్ కట్ లో 'టీజీ' అని మాజీ మంత్రి దేవేందర్ గౌడ్ గుండెల మీద రాసుకున్నారని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. కానీ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తెలంగాణ అంటే టీజీ కాకుండా టీఎస్‌గా అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం మార్చిందని.. మేం అధికారంలోకి వచ్చిన వెంటనే ఉద్యమకారులకు గుర్తుగా టీఎస్‌ను కాస్తా టీజీగా మార్చామని రేవంత్ రెడ్డి తెలిపారు. ''తెలంగాణ అంటే టీజీ అని ఉద్యమంలో ప్రజలు గుండెల మీద రాసుకున్నారు. కానీ తెలంగాణ వచ్చాక దాన్ని టీఎస్‌గా మార్చారు. నాకు అవకాశం రావడంతో టీఎస్‌ను ప్రజలు కోరుకున్న విధంగా టీజీగా మార్పించాను. టీఎస్‌ను టీజీగా మార్చాలని అనుకున్నప్పుడు దేవేందర్ గౌడే గుర్తొచ్చారు. ఉద్యమంలో టీజీని గోడలపైనే కాదు.. గుండెల మీద రాసుకున్న వ్యక్తి దేవేందర్ గౌడ్'' అని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లోని జలవిహార్‌లో దేవేందర్ గౌడ్ రాసిన విజయ తెలంగాణ పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విజయ తెలంగాణ పుస్తకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ''తెలంగాణ ఉద్యమంపై చర్చ లోతుగా జరగాలి. ఉద్యమ చరిత్రపై సమగ్రమైన పుస్తకాలు రావాలి. తెలంగాణ ఉద్యమం, రాష్ట్ర సాధనలో కేవలం ఒక్క కుటుంబమే పాల్గొన్నట్లు చరిత్ర వక్రీకరించారు. కానీ తెలంగాణ ఉద్యమంలో ఎన్నో వర్గాలు పాల్గొన్నాయి. ప్రత్యేక రాష్ట్రం కోసం మాజీ మంత్రి దేవేందర్ గౌడ్ ఎన్నో ఒడిదొడుకులు ఎదుర్కొన్నారు. రాజకీయ జీవితాన్ని ఫణంగా పెట్టి.. దేవేందర్ గౌడ్ తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నారు. గోదావరి జలాలు తెలంగాణలో పారించేందుకు దేవేందర్ గౌడ్ ఉద్యమం చేపట్టారు. ఆయన పాదయాత్ర వల్లే ఆనాడు ప్రభుత్వం ప్రాణహితచేవేళ్ల ప్రాజెక్టు చేపట్టింది. ఉద్యమ సమయంలో ప్రజలంతా టీజీ అని బండ్లు, బోర్డులు, గుండెల మీద రాసుకున్నారు. ప్రజలు కోరుకున్న విధంగానే ఇప్పుడు టీఎస్‌ను టీజీగా మార్చాం'' అని అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమాన్ని ఉర్రూతలూగించిన జయజయహే తెలంగాణ పదేళ్లు నివురుగప్పిన నిప్పులా ఉందని.. మేం అధికారంలోకి రాగానే జయ జయహే తెలంగాణను రాష్ట్ర గీతంగా మార్చామని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు . కేంద్రమంత్రి కిషన్ రెడ్డితో పాటు గవర్నర్ బండారు దత్తాత్రేయ, మంత్రి పొన్నం ప్రభాకర్, ఎంపీ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ కాంగ్రెస్ కొత్త ఇన్‌ఛార్జ్‌గా మీనాక్షి నటరాజన్

కాంగ్రెస్ తెలంగాణ వ్యవహారాల ఇన్‌ఛార్జ్‌గా మీనాక్షి నటరాజన్ నియమితులయ్యారు. దీపాదాస్ మున్షీ స్థానంలో మీనాక్షి నటరాజన్‌ను నియమిస్తూ కాంగ్రెస్ పార్టీ హైకమాండ్ ఉత్తర్వులు జారీ చేసింది.. ఈ మేరకు కేసీ వేణుగోపాల్ ప్రకటన విడుదల చేశారు. రాహుల్‌గాంధీ టీమ్‌లో కీలకంగా ఉన్న మీనాక్షి నటరాజన్ .. తెలంగాణ ఇన్‌ఛార్జ్‌గా బాధ్యతలు స్వీకరించనున్నారు. మధ్యప్రదేశ్‌కు చెందిన మీనాక్షి నటరాజన్.. కాంగ్రెస్ పార్టీలో కింది స్థాయి నుంచి పని చేస్తూ వచ్చారు. ఎన్ఎస్‌యూఐ, యూత్ కాంగ్రెస్ వింగ్ లలో అలాగే.. ఏఐసిసిలో కీలక బాధ్యతల్లో పనిచేశారు. 2009 ఎన్నికల్లో మధ్యప్రదేశ్‌లోని మంద్‌సౌర్ నుంచి పోటీ చేసి ఆమె విజయం సాధించారు. అయితే తర్వాత రెండు సార్లు ఓడిపోయారు. మీనాక్షి నటరాజన్ రాహుల్ గాంధీ టీమ్ సభ్యురాలిగా గుర్తింపు పొందారు.

EDITORIAL సంపాదకీయం

## ఏఐసీసీలో కీలక మార్పులు

# ప్రియాంకకు కీలక పదవి..?



**మహా:** కాంగ్రెస్ పార్టీ జాతీయ స్థాయిలో ఆత్మపరిశీలన ప్రారంభించింది. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేసిన కాంగ్రెస్ ఒక్కటంటే ఒక్కస్థానంలోనూ గెలవలేకపోవడం, ఢిల్లీలో హ్యాట్రిక్ జీరో స్థానాలతో ఆ పార్టీ శ్రేణులు తీవ్ర నిరాశకు గురైయ్యారు. మరికొన్ని మాసాల్లో బీహార్ అసెంబ్లీకి ఎన్నికలు మంచుకొస్తున్నాయి. 2026లో తమిళనాడు, పుదుచ్చేరి, కేరళ, పశ్చిమ బెంగాల్, అసోంలో ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఏఐసీసీలో కీలక మార్పులు చేర్పులకు కాంగ్రెస్ అధిష్టానం కసరత్తు ముమ్మరం చేసింది. అందులో భాగంగా ఇన్‌ఛార్జిల మార్పుతో పాటు అనేక చర్యలు చేపట్టింది. ఫిబ్రవరి నెలాఖరు నాటికి నాయకత్వ మార్పులను ప్రకటించేందుకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ కసరత్తు చేస్తున్నారు. మార్పుల్లో భాగంగా వాయనాడ్ ఎంపీ, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక వాద్రాకు కీలక బాధ్యతలు అప్పగించే అవకాశాలు కనిపిస్తున్నాయి. గత ఏడాది లోక్‌సభ ఎన్నికల్లో 99 సీట్లు సాధించిన అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకత్వం.. పూర్వవైభవం దిశగా దూసుకెళ్తున్నామని భావించింది. కానీ ఆ విజయానికి ఇండి కూటమిలో 30కి పైగా పార్టీల బలం తోడైందని గ్రహించలేకపోయింది. ఆ వెంటనే జరిగిన కొన్ని రాష్ట్రాల ఎన్నికల్లో మిత్రపక్షాలతో కలిసి పోటీ చేసిన జమ్ముకాశ్మీర్, జార్ఖండ్ రాష్ట్రాల్లో విజయం సాధించగా.. ఒంటరిగా పోటీ చేసిన హర్యానాలో చతికిలపడింది. మహారాష్ట్రలో మిత్రపక్షాలతో కలిసి పోటీ చేసినప్పటికీ ప్రత్యర్థి కూటమిని ఎదుర్కోలేకపోయింది. తాజాగా ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో సైతం ఒంటరి పోరుతో కనీసం ఒక్క సీటు కూడా గెలవలేకపోయింది. 2015 నుంచి ఢిల్లీలో జరిగిన వరుస మూడు ఎన్నికల్లో కాంగ్రెస్ ఖాతాయే తెరవలేకపోయింది.

నిలకడగా పేలవమైన ప్రదర్శన చూపిస్తున్న కాంగ్రెస్ పార్టీలో నాయకత్వ మార్పు అవసరమని అగ్రనేతలు భావిస్తున్నారు. మరికొన్ని మాసాల్లో బీహార్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. వచ్చే ఏడాది అస్సాం, పశ్చిమ బెంగాల్, తమిళనాడు, పుదుచ్చేరి, కేరళ రాష్ట్రాలకు అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికలకు పార్టీని సన్నద్ధం చేసేందుకు ఏఐసీసీలో కీలక మార్పులు, చేర్పుల అత్యవసరం కావడంతో ఆ దిశగా కాంగ్రెస్ అధిష్టానం కసరత్తు చేస్తోంది. ఇందులో భాగంగా రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే మధ్య అనేక రౌండ్ల సమావేశాలు జరిగాయి. కొన్ని సమావేశాల్లో ఏఐసీసీ సంస్థాగత వ్యవహారాల ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ కూడా ఉన్నారు.

### వేణుగోపాల్ బాధ్యతల వికేంద్రీకరణ

కాంగ్రెస్ పార్టీ నిర్మాణంలో ఆలిండియా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడి తర్వాత అత్యంత శక్తివంతమైన పదవి ఏదైనా ఉందంటే అది సంస్థాగత వ్యవహారాల ప్రధాన కార్యదర్శి పదవే. ప్రస్తుతం కేసీ వేణుగోపాల్ ఆ బాధ్యతలు నెరవేర్చుతున్నారు. అలాగే పొలిటికల్ అఫైర్స్ కమిటీకి కూడా చైర్మన్‌గా ఉన్నారు. ఈ రెండింటిలో ఒక బాధ్యతను మరొకరికి అప్పగించే అవకాశం ఉందని పార్టీ వర్గాల సమాచారం. అయితే, కేరళ కాంగ్రెస్ ఎన్నికల బాధ్యతలు చేపట్టే వరకు ఆయన తన పదవిలో కొనసాగవచ్చని తెలిసింది.

### తెలంగాణ తో సహా ఇన్ ఛార్జిల మార్పులు

ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి పదవుల్లోకి మరో నలుగురు లేదా ఐదుగురిని కొత్తగా తీసుకునే అవకాశం ఉందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అదే సమయంలో ఇప్పటికే ప్రధాన కార్యదర్శులుగా ఉన్నవారిలో కొందరిని తొలగించే అవకాశం కూడా లేకపోలేదు. వారి పనితీరు ఆధారంగా ఈ మార్పులు, చేర్పులు ఉంటాయి. ఏఐసీసీ ప్రధాన కార్యదర్శులు వివిధ రాష్ట్రాలకు ఇంచార్జులుగా వ్యవహరిస్తుంటారన్న విషయం తెలిసిందే. ప్రస్తుతం తెలంగాణతో పాటు బిహార్, రాజస్థాన్, హర్యానా, పంజాబ్, అస్సాం రాష్ట్రాల ఇంచార్జుల మార్పులు జరుగుతున్నాయి. అలాగే మరో 8 రాష్ట్రాల్లో పార్టీ అధ్యక్షులను కూడా మార్చేందుకు కసరత్తు జరుగుతోంది. అధ్యక్ష మార్పు జరిగే రాష్ట్రాల్లో ఒడిశా, మహారాష్ట్ర, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, తమిళనాడు తదితర రాష్ట్రాలున్నాయి. కాంగ్రెస్ ఎంపీ గౌరవ్ గొగోయ్‌ను అస్సాంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా నియమించనున్నట్టు తెలిసింది. కర్ణాటకలో కూడా డీకే శివకుమార్ ఉప ముఖ్యమంత్రిగా, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా రెండు బాధ్యతల్లో కొనసాగుతున్నారు. వీటిలో పార్టీ అధ్యక్ష బాధ్యతల్ని మరొకరికి అప్పగించవచ్చు. జార్ఖండ్ ఇన్‌ఛార్జ్ గులాం అహ్మద్ మీర్‌ను ఆయన సొంత రాష్ట్రం జమ్మూ కాశ్మీర్‌కు పంపించే అవకాశాలున్నాయి. హైకమాండ్ కు అత్యంత సన్నిహితంగా ఉండే మీనాక్షి నటరాజన్‌కు తెలంగాణ బాధ్యతలు అప్పగించడం సంచలనంగా మారింది.



### కొత్త బాధ్యతల్లోకి ప్రియాంక గాంధీ వాద్రా

వాయనాడ్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా పార్టీలో ప్రధాన కార్యదర్శి పదవిలో ఉన్నారు. గతంలో ఉత్తర్ ప్రదేశ్ ఇంచార్జిగా వ్యవహరించిన ఆమెకు ప్రస్తుతం ఏ బాధ్యతలూ లేవు. ఈ పరిస్థితుల్లో ప్రియాంకకు మార్పులు, చేర్పుల్లో భాగంగా కీలక బాధ్యతలు అప్పగిస్తారని విస్తృతంగా చర్చ జరుగుతోంది. ఏదైనా ఒక రాష్ట్ర ఇంచార్జిగా లేదా ఎన్నికల ప్రచార కమిటీ బాధ్యతలు అప్పగించే అవకాశాలున్నట్టు పార్టీ నేతలు అంచనా వేస్తున్నారు. అటు పార్టీ హైకమాండ్‌కు సన్నిహితులుగా భావిస్తున్న బీకే హరిప్రసాద్, సచిన్ రావు, మీనాక్షి నటరాజన్, బీవీ శ్రీనివాస్, పర్గత్ సింగ్, అజయ్ కుమార్ లల్లు, హరీష్ చౌదరి, జిగ్నేష్ మేవాని, కృష్ణ అలవారు, మహ్మద్ జావేద్, అభిషేక్ దత్, ప్రకాష్ జోషి, గణేష్ గొడియాల్ వంటి అనేక మంది నాయకులకు ముఖ్యమైన బాధ్యతలు అప్పస్తున్నారు. రణదీప్ సింగ్ సుర్జేవాలా, భూపేశ్ భగేల్, టీఎస్ సింగ్ దేవ్, భన్వర్ జితేంద్ర సింగ్ లేదా అశోక్ గెహ్లాట్ కూడా పార్టీలో కొత్త బాధ్యతలు అప్పస్తున్నారు. శుక్రవారం రాత్రి పలు రాష్ట్రాల ఇన్ ఛార్జిలను మార్పు చేశారు. ఇక నిర్ణయాలు చకచకా రానున్నాయి. రాష్ట్ర కాంగ్రెస్ కార్యకర్గంతో పాటు జిల్లా కమిటీలు కూడా పడి క్యాడర్ లో జోష్ తీసుకురానున్నారు.

## మహా కుంభమేళాలో 50 కోట్ల మందికిపైగా

# భక్తుల పుణ్యస్నానాలు

### మానవ చరిత్రలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక తీర్థయాత్ర







**మహా:** ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహాకుంభ మేళాకు భక్తజనం భారీగా పోటెత్తుతున్నారు. జనవరి 13న మహాకుంభ మేళా మొదలైనప్పటి నుంచి శుక్రవారం సాయంత్రం వరకు త్రివేణీ సంగమంలో 50 కోట్ల మందికిపైగా భక్తులు పుణ్యస్నానాలు ఆచరించారు. ఈ విషయాన్ని ఉత్తరప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వెల్లడించింది. "ఇది మానవ చరిత్రలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక తీర్థయాత్ర, సాంస్కృతికసామాజిక కార్యక్రమం. ఇప్పటికే 50 కోట్ల మందికిపైగా మహాకుంభ మేళాలో పుణ్యస్నానాలు చేశారు. భారత్, చైనాలు మినహా మిగతా దేశాల జనాభా కంటే ఈ సంఖ్యే ఎక్కువ. అమెరికా, రష్యా, ఇండోనేషియా, బ్రెజిల్, పాకిస్థాన్, బంగ్లాదేశ్ లాంటి దేశాల జనాభా కూడా 50 కోట్ల కంటే తక్కువే" అని యూపీ సర్కారు తెలిపింది. ప్రయాగ్‌రాజ్‌లోని గంగా, యమున, సరస్వతీ నదుల సంగమ స్థానంలో శుక్రవారం ఒక్కరోజే 92 లక్షల మందికిపైగా భక్తులు పుణ్యస్నానాలు చేశారని పేర్కొంది.

### సీఎం దేవేంద్ర ఫడ్నవిస్ పుణ్యస్నానాలు

మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్, తన సతీమణి అమృతా ఫడణవీస్, కుమార్తె దివిజలతో కలిసి శుక్రవారం రోజు ప్రయాగ్‌రాజ్‌లోని త్రివేణీ సంగమంలో పుణ్యస్నానాలు చేశారు. మహాకుంభ మేళాలో భక్తుల కోసం అద్భుతమైన ఏర్పాట్లు చేశారని దేవేంద్ర ఫడణవీస్ తెలిపారు. ఇందుకుగానూ ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌కు ఆయన అభినందనలు తెలిపారు

## రచనలకు ఆహ్వానం

ప్రతీరోజు ప్రచురితమయ్యే ఎడిట్ పేజీకి దేశ, రాష్ట్ర రాజకీయాలు, అంతర్జాతీయ పరిణామాలు, ప్రభుత్వాల తీరుతెన్నులు, వివిధ రంగాలపై విశ్లేషణలు, వ్యాసాలు, తాజా అంశాలపై అభిప్రాయాలు పంపండి.

మీ రచనలు పంపాల్సిన చిరునామా:
mahaapatrika@gmail.com
whatsapp-
9247580946

# వనదేవతలకు ప్రణమిల్లిన భక్తజనం

- మూడో రోజు మేడారం జాతరలో జనసందోహం
- గద్దెల వద్ద భక్తుల ప్రత్యేక పూజలు





**ములుగు, మహా :** ములుగు జిల్లా మేడారం మినీ జాతరకు భక్తులు పోటెత్తారు. మూడో రోజు లక్షలాదిగా తరలివచ్చి సమ్మక్క, సారలమ్మలకు మొక్కులు చెల్లించుకుంటున్నారు. భక్తుల కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. మినీ జాతర తొలి రోజైన బుధవారం మేడారంతో పాటు, అనుబంధ గ్రామాలు, ఆలయాలలో ఊరు కట్టు నిర్వహించారు. రేపటితో జాతర ముగియనుంది.సమ్మక్క-సారలమ్మ పూజారులు అమ్మవార్ల ఆలయాల్లో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఉదయం నుంచే మొదలైన భక్తుల తాకిడి మధ్యాహ్నం వరకు కొనసాగింది. జంపన్నవాగు వద్ద షవర్ల కింద స్నానాలు ఆచరించి అమ్మవార్లను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. మేడారం జాతర గిరిజన సాంప్రదా యాలకు ప్రతీక. సంస్కృతి ప్రియు లకు నిజమైన పండుగ. సామూ హిక భాగస్వామ్యానికి వేదిక. పూన కాలతో ఊగిపోయే శివసత్తులు, సంప్రదాయ వంశపారంపర్య ఆచరణలో భాగంగా జాతరకు ముందునుండే ఏర్పాట్లలో నిమగ్నమై ఉండడం, ముందుగానే ఎన్ని అసౌకర్యాలున్నా గుడారాలు వేసుకొని వేచి ఉండడం, నిలువెత్తు బంగారం (బెల్లం) తో రావడం, జంపన్న వాగులో స్నానాలు, వాయిద్యాల విన్యాసాలు, నిరంతర జంతుబలులు, అమ్మవార్లకు మొక్కులు కలగలిపి మేడారం జాతర గిరిజన సంస్కృతీ సంప్రదాయాలకు నిలువుటద్దమై నిలుస్తున్నది. దేశవిదేశీ సందర్శకులను, భక్తులను, యాత్రికులను, చారిత్రక పరిశోధకులను, ఫోటో గ్రాఫర్లను, జర్నలిస్టులను ఈ జాతర ఎంతగానో ఆకర్షిస్తున్నది. రుజువుకు అందనంత ప్రాచీనకాలం నుండి మేడారం జాతరకు ఎడ్లబండ్లపై రాకపోకలు ప్రధానంగా జరిగేవి. ఎడ్ల బండ్ల ద్వారా జంపన్న వాగులో నుండి మేడారం చేరుకోవాలనేది స్థానిక గిరిజనుల సాంప్రదాయ ఆచరణ. నాలుగు రోజులలో ఏరోజు ప్రత్యేకత ఆ రోజుకు ఉంది. ఉత్తర తెలంగాణ నుండి అధిక సంఖ్యాకులైన భక్తులు ఈ జాతరకు సనాతన సంప్రదాయ వారసత్వ ఆచారంలో భాగంగా క్రమం తప్పకుండా వెళ్లడం పరిపాటి. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండే విధంగా ప్రత్యేక ఏర్పాట్లను చేస్తున్నారు. ఈసారి ఫిబ్రవరి 12, 13, 14, 15వ తేదీలలో సమ్మక్క సారక్క మినీ మేడారం జాతర నిర్వహించేందుకు ఆదివాసీ పూజారులు వారం రోజుల ముందే ఆదివాసీల ఆచారాల ప్రకారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలంగాణ కుంభమేళ మేడారం మహా జాతర రెండేళ్లకోసారి జరుగుతుంది. అయితే మహా జాతర జరిగిన మరుసటి యేట ఆదివాసీలు పండుగ నిర్వహించుకోవడం ఆనవాయితీగా కొనసాగుతుంది. ఆదివాసీల పండుగ మినీ జాతరగా ప్రాశస్త్యంలోకి వచ్చింది. బుధవారం రోజున మేడారంతో పాటు అనుబంధ గ్రామాలు, ఆలయాలతో ఊరుకట్టు నిర్వహించి, ఆలయాలను శుద్ధి చేసి సంప్రదాయబద్ధంగా పూజలు చేయడం ఆనవాయితీ. ఫిబ్రవరి 12న మండ మెలిగే పండుగ, 13వ తేదీన సారలమ్మ అమ్మవారి గద్దె, 14వ తేదీన సమ్మక్క గద్దె శుద్ధి చేసి సమ్మక్క సారలమ్మలకు భక్తులు మొక్కులు సమర్పించుకునేందుకు అనుమతి స్తామని చెప్పారు. మినీ మేడారం జాతరలో అమ్మవార్లను గద్దెలపైకి తీసుకురారు. కానీ, గద్దెల వద్ద పూజారులు ప్రత్యేక పూజలు చేస్తారు. దీంతో మహా జాతర సమాప్తమవుతుంది.

## గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే నిర్మాణానికి సహకరించండి

- వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**వరంగల్ , మహా ;** గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే నిర్మాణానికి రైతులు తమ భూములు అందించి సహకరించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ సంధ్యారాణితో కలిసి గ్రీన్ ఫిల్డ్ ఎక్స్ప్రెస్ హైవే నిర్మాణానికి భూ సేకరణ కొరకు సంగెం గ్రామానికి చెందిన రైతులతో చర్చించారు. ఈ సందర్భంగా రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. దేశాభివృద్ధికి రహదారులు చాలా అవసరమని, గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే ద్వారా జిల్లా అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ సమావేశంలో ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి, తహసిల్దార్ రాజ్ కుమార్ పర్యవేక్షకులు శ్రీకాంత్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సమస్య ఉంటే మీ శ్రేయోభిలాషులకు తెలుపండి

- వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



**వరంగల్, మహా;** పోలీస్ విధి నిర్వహణలో గాని లేదా ఏదైనా వ్యక్తిగత సమస్యలతో ఒత్తిళ్లకు గురౌవుతే మీ శ్రేయోభిలాషులకు లేదా నీ స్నేహితులకు గాని తెలియజేయాలని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలియజేశారు. విధినిర్వహణతో పాటు వ్యక్తిగతంగా ఎదురయ్యే మానసిక ఒత్తిళ్లను నియంత్రించడం ఎలా అనే అంశంపై అవగాహన సదస్సు శుక్రవారం పోలీస్ కమిషనరేట్ లోని రుద్రమదేవి ప్రాంగణంలో నిర్వహించారు. పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో వివిధ విభాగాల్లో విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బందితో పాటు పరిపాలన విభాగం అధికారులు సిబ్బంది పాల్గొన్న ఈ సదస్సుకు వరంగల్ పోలీస్ కమిషనర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ పోలీస్ అధికారులను ఉద్దేశిస్తూ మాట్లాడుతూ నిరంతరం విధులు నిర్వహించే పోలీస్ ఉద్యోగులకు విధి నిర్వహణలో భాగంగా ఎన్నో పని ఒత్తిళ్లను ఎదుర్కోనాల్సి వుంటుంది. క్రమ శిక్షణ, ప్రణాళికబద్ధంగా విధులు నిర్వహించడంతో ద్వారా ఈ ఒత్తిళ్లను అధిగమించవచ్చని. కాని వ్యక్తిగత కారణాలతో ఎదురయ్యే మానసి ఒత్తిళ్లు చాలా ప్రమాదకరమని. కొన్ని సందర్భాల్లో ఈ ఒత్తిళ్ల కారణంగా ఆరోగ్య సమస్యలు ఎదుర్కోనాల్సి వుంటుందని. కొన్ని సందర్భాల్లో ఒత్తిళ్లు తట్టుకోలేక క్షణికావేశంలో తీసుకునే నిర్ణయాలతో కుటుంబ రోడ్డున పడుతుందని. ముఖ్యంగా క్షణికావేశంలో తప్పుడు నిర్ణయాలు తీసుకునే ముందు మీ కుటుంబ గురించి ఆలోచించాలని. ఒత్తిళ్లు అధిగమించేందుకు గాను రోజు కొద్ది సేవు వ్యాయామం లేదా యోగకు సమయాన్ని కేటాయించాలని, మీ భావాలను ఇతరులతో పంచుకోండి, ఆరోగ్యకరమైన అహారపు అలవాట్లు చేసుకోవడంతో పాటు, ఆరోగ్యానికి హానీ కలిగించే అలవాట్లకు దూరంగా వుండాలని వరంగల్ పోలీస్ కమిషనర్ పోలీసులకు సూచించారు. అంతకుముందుగా నగరానికి చెందిన మనస్తత్వవేత్తలు డా.జ్యోతి, స్వప్న బెన్సన్లు మానసిక ఒత్తిళ్లను ఏవిధంగా నియంత్రించుకోవాలని పోలీస్ సిబ్బంది, అధికారులకు తెలియజేసారు. ఈ కార్యక్రమములో డిసిపిలు షేక్ సలీమా, రవీందర్, అదనపు డిసిపిలు రవి, సురేష్ కుమార్, ఏసిపిలు జితేందర్,మధసూధన్,నాగయ్య,అనంతయ్య, ఏఓ రామకృష్ణతో పాటు ఆర్.ఐలు,ఇన్స్పెక్టర్లు, ఆర్.ఎస్.ఐలు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గోన్నారు.

## సందడిగా మేడారం జాతర

- జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్



**ములుగు, మహా :** జిల్లాలోని మేడారం, ఐలాపూర్, కొండాయి, మల్యాల గ్రామాల్లో జరుగుతున్న మినీ మేడారం జాతరను జిల్లా అధికారుల సమన్వయంతో విజయవంతం చేశామని, రానున్న మేడారం మహా జాతరకు ఇదే తరహాలో ఏర్పాట్లు చేసి భక్తులకు ఇబ్బందులు కలగ కుండా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. శుక్రవారం ఎస్.ఎస్. తాడ్వాయి మండలం మేడారం గ్రామంలోని శ్రీ సమ్మక్క సారలమ్మ తల్లులను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. దర్శించుకోగా ఆలయ పూజార్లు గిరిజన సంప్రదాయ పద్ధతిలో కలెక్టర్ ఆహ్వానం పలికి గద్దెల ప్రాంతంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఐటిడిఏ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మినీ మేడారం జాతరను పురస్కరిం చుకొని ఇప్పటివరకు ఐదు లక్షల మందికి పైగా భక్తులు అమ్మ వాళ్ళని దర్శించుకున్నారని, మినీ మేడారం జరిగే ప్రదేశాలలో మూడు లక్షలకు పైగా మంది భక్తులు అమ్మ వాళ్ళని దర్శించుకున్నారని తెలిపారు. మినీ మేడారం జాతర సందర్భంగా వచ్చే భక్తులతో పాటు ప్రతి శనివారం, ఆదివారం రోజులలో భక్తులు అధిక సంఖ్యలో వస్తున్నారని, రానున్న ఆదివారాన్ని దృష్టిలో ఉంచుకొని అధిక సంఖ్యలో వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులకు కలుగకుండా ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. భక్తులకు ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు చేయడంలో జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉందని, ప్రతిరోజు ఉదయం 6 గంటల నుండి ఉదయం 9 గంటల వరకు, సాయంకాలం 6 నుండి రాత్రి 9వరకు అధిక సంఖ్యలో భక్తులు తల్లులను దర్శించుకుం టున్నారని వివరించారు. మినీ మేడారం జరిగే గ్రామాలలో సైతం భక్తులకు ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ సమావేశంలో మేడారం ఈవో రాజేందర్, జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి ఎం.డి. రఫీక్, డిడబ్లూఓ శిరీష, ఐటిడి ఏ ఎస్ ఓ రాజ్ కుమార్, తహసీల్దార్లు జగదీశ్వర్, రవీందర్, సృజన్ కుమార్ లు పాల్గొన్నారు.

## ఘనంగా భరతముని స్మరణ దివాస్ కార్యక్రమం



**వరంగల్, మహా;** సంస్కార భారతి, ది టెంపుల్ డాన్స్ స్కూల్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ వరంగల్ శాఖ సంయుక్తంగా వరంగల్ లో నిర్వహించిన భరతమని స్మరణ దివాస్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డా : బందెల మోహనరావు , సంస్కార బారతి స్టేట్ వైస్ ప్రెసిడెంట్ , ముఖ్య అతిథిగా విచ్చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా భరత ముని గురించి ఆయన మాట్లాడుతూ మన నాలుగు వేదాలనుండి శృతి లయలు, భావ తాళాలు, రాగ గతులు, రస సిద్ధాంంతాల ఆధారంగా నాట్య వేదాన్ని రచించాడు. ఇది నృత్యం, నాటకం, సంగీతం, రంగ స్థలం లాంటి ప్రదర్శన కళల పై సమగ్ర గ్రంథం ఇది. భరత ముని వార సత్వంగా కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో వెంకట రెడ్డి, సంస్కార భారతి స్టేట్ సెక్రటరీ, సంస్కార భారతి మెంబర్స్ కె హరినాథ్ రావు జి దేవేందర్ ,డా సృజన రెడ్డి , సతీష్ రెడ్డి , కె హిమాన్సీ , ఫౌండర్ ఆఫ్ టెంపుల్ డాన్స్ లతో పాటు అనిశ్రిత రెడ్డి , జనన్య వర్మ కూచిపూడి నృత్యం చెయ్యగా శివాని రెడ్డి వయోలిన్ , అక్షర, సంగీతం, సాహితి, సంస్కార భారతి ద్యేయ గీతం తో ప్రేక్షకులను అలరించారు.

## రవి కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్




**హుజూర్ నగర్, ఫిబ్రవరి 14, మహా;** మఠంపల్లి మండలం వరదాపురం గ్రామానికి చెందిన పున్న రవి సతీమణి వాణి అనారోగ్యంతో మృతి చెందడంతో వారి కుటుంబాన్ని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూక్యా మంజు నాయక్ సంతు సేవాలాల్ జయంతి నిర్వాహక కమిటీ నియోజక వర్గ అధ్యక్షులు తులసి రామ్ నాయక్ పరామర్శించి ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆమె పార్థీవదేహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. వారి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని నివాళులు అర్పించారు.

## లింగమంతుల జాతరకు మాజీ ఎమ్మెల్యే కు ఆహ్వానం



**హుజూర్ నగర్, ఫిబ్రవరి 14, మహా ;** హుజూర్ నగర్ మండలం అమరావరం లింగమంతుల స్వామి దేవాలయ కమిటీ సభ్యులు శుక్రవారం హుజూర్ నగర్ మాజీ ఎమ్మెల్యే , బీజేపీ నాయకులు శానంపూడి సైదిరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి ఈ నెల 16,17,18 తేదీలలో అమరవరం గ్రామంలో జరిగే లింగమంతుల స్వామి గంగమ్మ జాతరకు ఆహ్వానించడం జరిగింది. ఆహ్వానం అందించిన వారిలో బీజేపీ మండల అధ్యక్షులు నారపరెడ్డి , నిర్వహణ కమిటీ, యాదవ సంఘ చైర్మన్ మద్దుల కృష్ణ యాదవ్, వైస్ చైర్మన్ పిన్నెబోయిన రమేష్ యాదవ్, కోశాధికారి కలకుంట్ల నాగరాజు మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఐలాపూర్ సమ్మక్క సారలమ్మను దర్శించుకున్న మంత్రి సీతక్క



**ములుగు, మహా :** ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలంలోని ఐలాపూర్ సమ్మక్క సారలమ్మలను, ఏటూరునాగారం మండలంలోని గోవిందరాజులు, నాగులమ్మ జాతరలను రాష్ట్రపంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీశిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి సీతక్క హాజరై మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వన దేవతలుగా కొలువబడే సమ్మక్క సారలమ్మల ఆశీర్వాదాలు రాష్ట్ర ప్రజలపై, ఈ ప్రజా ప్రభుత్వం పై ఉండాలని, కోరిన కోర్కెలు తీర్చే తల్లులు సమ్మక్క సారలమ్మ జాతరల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. మేడారం, కొండాయి, ఐలాపూర్, బయ్యక్కపేట జాతరకు వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిధులు కేటాయించడం జరిగిందన్నారు. రాబోయే జాతర లోపు ఇంకా మరిన్ని నిధులు కేటాయించి భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తామని మంత్రి సీతక్క అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చెత్తను వేరుగా అందించడం పై అవగాహన కల్పించండి

- బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే



**వరంగల్, మహా;** చెత్తను వేరుగా అందించడం పై ప్రజల్లో అవగాహన కల్పించాలని బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే అన్నారు. పోతన ట్రాన్స్ఫర్ స్టేషన్ లో నిర్వహిస్తున్న కంపోస్టు యూనిట్ ను కమిషనర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేసి కంపోస్టు కొనసాగుతున్న తీరును అధికారులను అడిగి తెలుసుకొని సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సమర్థ శానిటేషన్ నిర్వహణలో భాగంగా నగర వ్యాప్తంగా పలు డివిజన్ లను ప్రయోగాత్మకంగా ఎంపిక చేసి నిర్వహించడం జరుగుతుందని, అందులో భాగం గా తడి పొడి చెత్తను వేరు గా అందించడం పై చైతన్య కార్యక్రమాలు నిర్వహించడం, తడి చెత్తను కంపోస్టు యూనిట్ లకు, పొడి చెత్తను డి ఆర్ సి సి కేంద్రాలకు తరలించడం జరుగుతుందని, మోడల్ డివిజన్ల నుండి సేకరించిన తడి చెత్తను ఎరువుగా మార్చే ప్రక్రియ కొనసాగుతున్నదని, ఇవి సఫలం ఐతే అన్ని డివిజన్ లలో ఇవే తరహా విధానాలు అవలంబిస్తూ యూనిట్లు ఏర్పాటు చేయనున్నట్లు కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బల్దియా ముఖ్య ఆరోగ్య అధికారి డాక్టర్ రాజారెడ్డి ఎం.హెచ్.ఓ డాక్టర్ రాజేష్ సానిటరీ సూపర్ వైజర్ భాస్కర్ శానిటరీ ఇన్స్పెక్టర్ లు శ్యామ్ రాజ్ వెంకన్న ఐ టి సి వావ్ ప్రతినిధి పవన్, ఏం ఐ ఎస్ గౌతమి, తదితరులు, పాల్గొన్నారు.

## మహా శివరాత్రికి ఆలయాల్లో పటిష్టమైన ఏర్పాట్లు చేయాలి

- వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద
- ఏర్పాట్లపై సంబంధిత శాఖల ఆధికారులతో సమీక్షించిన కలెక్టర్



**వరంగల్, మహా ;** మహా శివరాత్రి పండగ పర్వదినం నేపథ్యంలో ఆలయాల్లో పటిష్మైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు.ఈనెల 26 వ తేది మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని చేయాల్సిన ఏర్పాట్ల పై శుక్రవారం కలెక్టరేట్ లో సంబంధిత శాఖల ఉన్నతాధికారుల తో జరిగిన సమావేశంలో కలెక్టర్ పాల్గొని సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆలయాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా విస్తృత చర్యలు చేపట్టాలని అన్నారు. వరంగల్ లోని ఆలయాల్లో దేవాదాయ శాఖ ద్వారా కాశీ విశ్వేశ్వరస్వామి, స్వయంభూ దేవాలయం, ఆకారపు బొమ్మలగుడి, దుర్గేశ్వరాలయం, భోగేశ్వసరాలయం తదితర ఆలయాల్లో ఆలయ సాంప్రదాయాల ప్రకారం రుద్రాభిషేకం, సామూహిక బిల్వార్చన, రుద్ర హోమం, ప్రవచనాలతో పాటు క్యూలైన్ మేనేజ్‌మెంట్, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని అన్నారు. తాగునీరు వసతి, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, విద్యుత్ వసతి, వాహనాల పార్కింగ్, ఆరుబయట ప్రదేశాల్లో విద్యుద్దీపాల ఏర్పాటు, చలువ పందిళ్లు, తాత్కాలిక మరుగుదొడ్ల ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశం లో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, దేవాదాయశాఖ సహాయ కమిషనర్ సునీత, ఈఓ రత్నాకర్ రెడ్డి, ఎన్పిడిసిఎల్ ఎస్ఈ మధుసూదన్ రావు, డిఎం హెచ్ఓ డాక్టర్ సాంబశివరావు, బల్దియా ఉప కమిషనర్ ప్రసన్నరాణి, ఈఈలు మహేందర్,శ్రీనివాస్ ఎంహెచ్ ఓ డాక్టర్ రాజేష్, ప్రధాన అర్చకులు గంగు ఉపేంద్రశర్మ, పోలీసు ఎస్ ఐ చాంద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి హుండీ లెక్కింపు



**హుజూర్ నగర్, ఫిబ్రవరి 14, మహా ;** శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానం, మట్టపల్లి మహాక్షేత్రములో శుక్రవారము హుండీ లెక్కింపు కార్యక్రమము దేవాదాయశాఖ నుండి పర్యవేక్షణ నిమిత్తం కె.భాస్కర్, సహాయ కమీషనర్, మరియు దేవస్థాన అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్ కుమార్ కార్యనిర్వహణాధికారి సిరికొండ నవీన్ ల సమక్షములో హుండీ లెంక్కింపు జరిగింది. తేదీ 22.11.2024 నుండి 13.02.2025 వరకు ప్రధాన దేవాలయ హుండీలు రూ,12,72,342 లు అన్నదానమురూ, 36,460లు మొత్తం కలిపి రూ,13,08,802లు వచ్చినవనీ ఇట్టి హుండీలో శ్రీ సాయి సేవా సంఘం వారు 60 మంది మరియు దేవస్థాన అర్చకులు, సిబ్బంది, భక్తులు లెక్కించారు. బహిరంగ వేలము దేవాలయము నందు మధ్యాహ్నం 2గంలకు కొబ్బరిచిప్పలు సేకరించుకొను హక్కు బహిరంగ వేలములు దేవాదాయ శాఖ అధికారి, అనువంశిక ధర్మకర్తలు మరియు కార్యనిర్వహణాధికారి వారి సమక్షములో నిర్వహించనైనది. వేలం నిర్వహించగా ఇద్దరు డిపాజిట్లు చెల్లించి వేలములో పాల్గొన్నారు. తదుపరి ఇట్టి బహిరంగ వేలము నందు పోటా పోటీగా పాడి బి. అంజిరెడ్డి తండ్రి పిచ్చిరెడ్డి, తంగెండ గ్రామం వారు ఒక సంవత్సర కాలపరిమితికి రూ.2,45,000 లకు దక్కించుకున్నారు.

## గంజాయితో పట్టుబడిన ఒడిషా దంపతులు

**వరంగల్, మహా;** చూడటానికి వారు ఉన్నత కుటుంబాలకు చెందిన దంపతులుగా కనిపిస్తూ గంజాయి రవాణాకు పాల్పడుతున్న వారని కనిపెట్టిన పోలీసులు. వీరు ఒడిషా రాష్ట్రానికి చెందిన కిలాడీ దంపతులని గుర్తించి మీల్స్‌కాలనీ, డ్రగ్స్ కంట్రోల్ టీం పోలీసులు, రైల్వే ప్రోటెక్షన్ ఫోర్స్ పోలీసులు సంయుక్తంగా ఈ ఘరానా దంపతులను అరెస్టు చేసారు. వీరి నుండి సుమారు 6లక్షల రూపాయల విలువ గల 24కిలోల గంజాయి ప్యాకేట్ల తో పాటు రెండు సెల్‌ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ అరెస్టుకు సంబంధించిన వివరాలను మీల్స్‌కాలనీ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ జూపల్లి వెంకటరత్నం వెల్లడిస్తూ ఒడిషా రాష్ట్రానికి చెందిన గొగి శంకర్ దాస్ (39), పూర్ణిమ గొగిదాస్ (30) వీరు ఇరువురు భార్యభర్తలు ప్రస్తుతం గుజరాత్ రాష్ట్రం సూరత్‌లో నివాసం వుంటున్నారు. నిందితులు శుక్రవారం మధ్యాహ్నం కోనార్క్ ఎక్స్‌ప్రెస్ రైలులో ప్రయాణిస్తూ పోలీసులకు పట్టుబడుతామనే భయంతో నిందితులు వరంగల్ రైల్వే స్టేషన్‌లో దిగి మరో మార్గంలో ముంబాయికి వేళ్ళేందుకు మూడువ నెంబర్ ప్లాట్‌ఫారం నుండి బయటికి పోయేందుకు ప్రయత్నిస్తుండగా అదే సమయంలో డ్రగ్స్ కంట్రోల్ టీంతో కలిసి పెట్రోలింగ్ నిర్వహిస్తున్న మీల్స్‌కాలనీ ఎస్.ఐ సురేష్ నిందితుల పై అనుమానంతో అదుపులోకి తీసుకోని తనీఖీ చేయగా వారి బ్యాగుల్లో గంజాయిని గుర్తించిన పోలీసులు దంపతులను అరెస్టు చేశారు.

# విద్యాభివృద్ధి కృషి చేయడం అభినందనీయం

- డీఎస్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 11 మంది స్టూడెంట్లకు ప్రోత్సహకాలు
- విద్యార్థికి ల్యాప్ టాప్ అందజేత
- డీఈవో జి.పాణిని



**ములుగు, మహా :** ములుగు ప్రాంతంలో నిరుపేద విద్యార్థులు చదువుల్లో రాణించేలా డీఎన్ఆర్ ట్రస్ట్ ప్రోత్సహించడం అభినందనీయమని జిల్లా విద్యాశాఖ అధికారి జి.పాణిని అన్నారు. ములుగు జిల్లా మల్లంపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డీఎన్ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకులు దొడ్డ ప్రతాప్ రెడ్డి సారథ్యంలో ప్రధానోపాధ్యాయుడు వజ్జ తిరుపతి అధ్యక్షతన జరిగిన ప్రతిభా పురస్కార్ కార్యక్రమానికి డీఈవో ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డీఈవో పాణిని మాట్లాడుతూ.. ములుగు ప్రాంతంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ప్రతిభావంతులైన విద్యార్థులకు ఆర్థికంగా ప్రోత్సాహాన్నిస్తూ డీఎన్ఆర్ ట్రస్ట్ సేవలు అందించడం సంతోషకరమన్నారు. ఉన్నత విద్యలో రాణించేందుకు ట్రస్ట్ సేవలు భవిష్యత్ లో మరింత రాణించేందుకు దోహదపడుతాయన్నారు. ములుగు మండలం దేవగిరిపట్నం, వెంకటాపూర్ మండలాల్లో పదవతరగతిలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన 11మంది విద్యార్థులకు రూ.3వేలు, రూ.2వేలు, రూ.వెయ్యి చొప్పున ప్రోత్సాహక నగదు అందజేశారు. అదేవిదగా ములుగు మండలం బండారుపల్లి మోడల్ స్కూల్ విద్యార్థి ఐఐటీ బాసరలో సీటు సాధించినందుకు గాను విద్యార్థికి లాప్ టాప్ అందజేశారు. ట్రస్ట్ వ్యవస్థాపకులు దొడ్డ ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ.. 15ఏళ్లుగా పేద విద్యార్థులకు అండగా నిలవడం తమ అదృష్టమని, నోటు పుస్తకాలు, స్టడీ మెటీరియల్, పంపిణీ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో ఎస్.శ్రీనివాస్, సమగ్ర శిక్ష కోఆర్డినేటర్లు కె.మల్లారెడ్డి, ఎ.రాజు, జి.సాంబయ్య, ఎస్.శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ కె.రామయ్య, జి.మల్లయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

# వేసవిలో త్రాగునీటి ఎద్దడికి.. ముందస్తు చర్యలు

- జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి
- జిల్లాలో నీటి సమస్య తలెత్తకుండదు
- అధికారులు ఎప్పటికప్పుడు సమీక్షించాలి



**ఇబ్రహీంపట్నం (రంగారెడ్డి జిల్లా) మహా:** రానున్న వేసవి కాలంలో త్రాగునీటి ఎద్దడి రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనం సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి త్రాగునీటి సరఫరాపై సంబంధిత ఏఈలు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో మిషన్ భగీరథ గ్రిడ్ ఇంట్రా త్రాగునీటి సరఫరాలో భాగంగా చేపట్టిన పనులు ప్రస్తుతం నీటి సరఫరా జరుగుతున్న ఆవాసాలు వాటర్ స్టోర్స్ ఇబ్బందులు తదితర అంశాలపై కలెక్టర్ డివిజన్ వారీగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాబోయే వేసవి కాలంలో నీటి సరఫరా సమస్యలు ఎక్కడ ఉత్పన్నమవుతాయో గుర్తించి పరిష్కారానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వెంటనే చర్యలు చేపట్టాలని అన్నారు. ఇంట్రాలో లీకేజీ మరమ్మతులు ఏమైనా ఉంటే వాటిపై దృష్టి పెట్టి ఎక్కడ త్రాగునీటి సరఫరాలో సమస్యలు రాకుండా చూడాలని అధికారులకు సూచించారు. గ్రామ పంచాయతీ పరిధిలో ప్రస్తుత నిధులతో పైప్ లైన్లు చిన్న చిన్న మరమ్మత్తులు చేయించి నీటి ఎద్దడిని నివారించాలని తెలిపారు. మండల మున్సిపల్ పరిధిలో సమన్వయంతో పనిచేసే రాబోయే వేసవిలో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు కలగకుండా ప్రణాళిక బద్ధంగా పని చేయాలని సూచించారు. గ్రామాల్లో ఓవర్ హెడ్ ట్యాంకుల ద్వారా నివాస ప్రాంతాలకు త్రాగునీరు అందే విధంగా పనులు చేపట్టాలని అన్నారు. ముఖ్యంగా నీటి పంపులు,మోటర్లు, వాల్స్ లు పైపులకు సంబంధించి మరమ్మతులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఎక్కడైతే సమస్యలు ఉన్నాయో ఆయా గ్రామాలు నీటి సరఫరా అధికారులు సందర్శించి అందుకు కావలసిన ప్రత్యామ్నాయ ఏర్పాట్లతో నీటి సరఫరాగావించాలని తెలిపారు. ఈ సమావేశంలో మిషన్ భగీరథ ఇఇ రాజేశ్వర్, ఏఇలు, డిఇలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై నిరంతర పోరాటాలు

- బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలి
- ఎస్సీ వర్గీకరణ చట్టం తీసుకురావాలి
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ



**ఇబ్రహీంపట్నం ఫిబ్రవరి 14 మహా :** ప్రజా సమస్యలపై నిరంతర పోరాటాలు నిర్వహించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అన్నారు. శుక్రవారం ఇబ్రహీంపట్నంలోని పాషా, నరహరి స్మారక కేంద్రంలో సిపిఎం రంగారెడ్డి జిల్లా విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ గారు హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. అధికారంలోకి రాక ముందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం ఫార్మాసిటీ రద్దు చేయాలి. బలవంతపు భూసేకరణ నిలిపివేసి ఫార్మాసిటీ పై హైకోర్టు ఇచ్చిన తీర్పును రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలన్నారు. పేదలకు ఇంటి పట్టాలిచ్చిన రామోజీ ఫిలిం సిటీలో ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కప్పపహాడ్ గ్రామంలో 98 ఎకరాల బినామీ భూమిని పేదలకు పంచాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన వారికి ఇవ్వాలి ఎస్సీ వర్గీకరణను ఆహ్వానిస్తున్నాము. ఎస్సీ వర్గీకరణ చట్టం తీసుకురావాలన్నారు. జనాభా ప్రకారం ఎస్సీ వర్గీకరణ చేయాలి. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధి చూపించాలన్నారు. దేశవ్యాప్త కుల గణన బిజెపి మోడీ ప్రభుత్వం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కార్యాల భాస్కర్ సామెల్ రామచందర్ నరసింహ కందుకూరి జగన్ జగదీష్ జిల్లా నాయకులు జంగయ్య అలంపల్లి నరసింహ బుగ్గ రాములు జగన్ బాలరాజ్ దేవేందర్ పెంటయ్య శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి




**ములుగు, మహా :** ప్రజలు ఆరోగ్యంపట్ల ప్రత్యేక శ్రద్ధవహించాలని, పరిసరాలు, వ్యక్తిగత శుభ్రత పాటించాలని ప్రభుత్వ మెడికల్ కాలేజే ప్రిన్సిపల్ డాక్టర్ పి.మోహన్ లాల్ సూచించారు. శుక్రవారం ములుగులోని ప్రభుత్వ మెడికల్ కాలేజీ ఎంబీబీఎస్ మొదటి సంవత్సరం చదువుతున్న వైద్యవిద్యార్థులతో కలిసి ములుగు మండలం జాకారం గ్రామంలో ఫ్యామిలీ అడాప్షన్ ప్రోగ్రాంలో బాగంగా ప్రిన్సిపల్ ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి ఆరోగ్య వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా కుటుంబ ఆరోగ్యం, తాగునీటి వసతి, గృహ పరిసరాల పరిశుభ్రత, తదితర విషయాలను తెలుసుకున్నారు. ఈ సందర్భగా ప్రిన్సిపల్ మోహన్లాల్ మాట్లాడుతూ కుటుంబంలో ప్రతీ ఒక్కరూ ఆరోగ్యంగా ఉంటేనే అన్ని విషయాల్లో ముందుకు సాగుతారన్నారు. పరిసరాల శుభ్రత పాటించాలని, మంచి పోషకాహారం తీసుకోవాలని సూచించారు. కాచి చల్లార్చిన మంచినీటిని తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కాలేజీ వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ లక్పతి, ఎస్పిఎం డిపార్ట్మెంట్ వైద్యులు డాక్టర్ శివాని, ఆరోగ్య విద్యా బోధకులు బి. తిరుపతయ్య, సిహెచ్.భాస్కర్, ఎంబీబీఎస్ విద్యార్థులు,స్థానిక ఆరోగ్య సిబ్బంది, జీపీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మినీ మేడారంలో భక్తులకు మెరుగైన వైద్యసేవలు



**తాడ్వాయి, మహా :** ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారంలో జరుగుతున్న మినీ జాతరకు వచ్చే భక్తులకు మెరుగైన వైద్యసేవలు అందిస్తున్నామని జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఎన్. గోపాల్ రావు అన్నారు. మేడారంలోని టీటీడీ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాన్ని సందర్శించి రోగులను వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డీఎంహెచ్వో మాట్లాడుతూ.. జాతరకు వచ్చి బీపీ, వాంతులు, విరేచనాలు, తేనెటీగల దాడి తదితర కారణాలతో బాధపడుతూ వైద్య శిబిరం వద్దకు వచ్చిన 110మంది రోగులకు శుక్రవారం చికిత్స అందించినట్లు తెలిపారు. మేడారంలో ఈగలు ప్రబలకుండా మాంసం షాపుల వద్ద శానిటేషన్ పనులు చేపడుతున్నారని, షాపుల నిర్వాహకులకు అవగాహన కల్పించామన్నారు. నిలువ ఉన్న మందుల వివరాలను తెలుసుకున్న డీఎంహెచ్వో ఎమర్జెన్సీ మందులను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. భక్తులకు వైద్యసేవలు సకాలంలో అందించాలని ఆదేశించారు. ఆర్టీసీ బస్టాండ్, జంపన్నవాగు వద్ద ఏర్పాటు చేసిన వైద్య శిబిరాలను సందర్శించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ చంద్రకాంత్, డాక్టర్ యమున, డీపీఎంవో సంజీవరావు, దుర్గారావు, వైద్యాధికారులు, పర్యవేక్షకులు, ఫార్మాసిస్ట్ కిరణ్, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# మార్చిన 8న జరిగే లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా జడ్జి సూర్య చంద్రకళ




**ములుగు, మహా :** జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని మార్చి 8న నిర్వహించనున్నామని, పరిష్కరించ దగిన కేసులు రాజీమార్గంలో కోర్టుకు హాజరై పరిష్కరించుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా జడ్జి ఎస్విపి.సూర్యచంద్రకళ పిలుపునిచ్చారు. శుక్రవారం ములుగులోని జిల్లా కోర్టులో బార్ అససియేషన్ సభ్యులతో ప్రత్యేక సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ.. జాతీయ లోక్ అదాలత్ లో అత్యధిక కేసుల పరిష్కారానికి బార్ అసోసియేషన్ సభ్యులు సహకరించాలని కోరారు. రాజీ పడదగు కక్షిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రాజీమార్గం ద్వారా వారి కేసులను పరిష్కరించుకునేలా సహాయపడాలని సూచించారు. లోక్ అదాలత్ పట్ల ఎటువంటి న్యాయ సలహా సూచనల కొరకు అయినా న్యాయ సేవా అధికార సంస్థలను ఆశ్రయించి, సలహాలు, సూచనలను పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి కమ్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి టి.కన్నయ్య లాల్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎమ్.వినయ్ కుమార్, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్, డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బానోత్ స్వామిదాస్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మాచర్ల రాజ్ కుమార్, న్యాయవాదులు బాలుగు చంద్రయ్య, కొండి రవీందర్, మేకల మానస, ఓ.రాజేందర్, రంగోజు సూర్యం, తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ మహంకాళి ఆలయ ట్రస్టీ బోర్డు ప్రమాణ స్వీకారం


- ముఖ్య అతిథిగా హాజరైన మందుముల పరమేశ్వర్ రెడ్డి
- ఛైర్మన్ గా తెల్కల మోహన్ రెడ్డి, ధర్మకర్తల ప్రమాణ స్వీకారం



**ఉప్పల్,మహా :** ఉప్పల్ మహంకాళి ఆలయ దేవాదాయ ధర్మాదాయ ట్రస్టీ బోర్డు ఛైర్మన్, ధర్మకర్తలు శుక్రవారం ప్రమాణ స్వీకారం చేశారు.ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు ఛైర్మన్ గా తెల్కల మోహన్ రెడ్డి, ధర్మకర్తలుగా మాశెట్టి రాఘవేంద్ర కుమార్, మీనంపల్లి అండాలు,గుమ్మడెల్లి కృష్ణ,అలుగుల అనిల్ కుమార్ ప్రమాణ స్వీకారం చేయించారు.ఉప్పల్ లో ఎంతో ప్రతిష్టాత్మకమైన మహంకాళి ఆలయం దేవాదాయ ధర్మాదాయ శాఖ పరిధిలోకి ఇటీవలనే వచ్చింది.ఈ నేపథ్యంలో ఆలయ ట్రస్టీ బోర్డు ప్రథమ కమిటీ శుక్రవారం ప్రమాణ స్వీకారం చేశారు.ఈ కార్యక్రమంలో దేవాలయ Eo వీరేశం,ఇన్స్పెక్టర్ ప్రణీత్, కందికంటి అశోక్ గౌడ్,ఉప్పల్ మహాంకాళి బస్తి వాసులు ,ఉప్పల్ కుమ్మరి సంఘము నాయకులు ,ఉప్పల్ గౌడ సంఘము నాయకులు ,ఉప్పల్ వైశ్య సంఘము నాయకులు పురప్రముఖులు పాల్గొన్నారు.

# ది హైదరాబాద్ బ్యాంక్ నూతన భవనానికి శంకుస్థాపన

- రైతులకు ప్రత్యేక బ్యాంక్ డిసిసిబి
- ఆదిభట్లలో ప్రధాన కార్యాలయం
- ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి



**ఇబ్రహీంపట్నం ఫిబ్రవరి 14 మహా:** ఆదిబట్లలో హైదరాబాద్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీసీబీ బ్యాంకు ప్రధాన కార్యాలయ నూతన భవన నిర్మాణానికి ఎమ్మెల్యే రంగారెడ్డి భూమి పూజ చేశారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం, ఆదిబట్ల మున్సిపాలిటీ పరిధిలో, హైదరాబాద్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీసీబీ బ్యాంకు ప్రధాన కార్యాలయ నూతన భవన నిర్మాణానికి, ముఖ్యఅతిథిగా హాజరైన ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి, డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్యతో కలిసి భూమి పూజ చేసి, శిలాఫలకం వేశారు. ఎమ్మెల్యే రంగారెడ్డి మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో రైతులకు ఉపయోగపడే ఒకే ఒక్క బ్యాంకు డిసిసిబి బ్యాంక్ అని అన్నారు. రైతుల పంటలకు రుణాలు ఇచ్చి వాళ్లకు కావాల్సిన ఎరువులను అందిస్తూ, తగు సదుపాయాలను కల్పిస్తూ ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ రైతుల పక్షాన ఉంటూ ఆదుకోవడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో ప్రజా పాలన కొనసాగుతుందని ప్రజలు కోరుకునే విధంగా ప్రభుత్వం పని చేస్తుందని దానికి తగ్గట్టుగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శ్రమిస్తున్నారని అన్నారు. రైతు లేనిదే రాజ్యం లేదు అనే విధంగా,రైతును అన్ని విధాలుగా ఆదుకొని సహకరించినప్పుడే మన నోట్లోకి నాలుగు ముద్దలు వెళ్తాయని అన్నారు. ఈ బ్యాంకు హైదరాబాదులో ఉండడంతో నగరం రోజురోజుకు పెరుగుతున్న దృష్ట్యా, అక్కడి నుంచి తరలించాలని అధికారులు తెలపడంతో, రంగారెడ్డి జిల్లాలో ఎక్కడైనా అనువైన ప్రాంతం ఉంటే 10 కోట్ల వ్యయంతో కొత్త భవనాన్ని నిర్మించుకొని, రైతులకు అనుగుణంగా ఉండేలా అత్యాధునికంగా హంగులతో నిర్మించాలనే ఉద్దేశంతో, ఇబ్రహీంపట్నం మండలం, ఆదిభట్లలో ఔటర్ రింగ్ రోడ్ పక్కన, శుక్రవారం భూమి పూజ చేసుకోవడం జరిగిందన్నారు. తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ... ప్రజల శ్రేయస్సు కోరే రాష్ట్ర ప్రభుత్వం రైతులకు పంటలపై రుణాలు అందిస్తూ రైతుల పక్షాన నిలవడం జరిగిందని అన్నారు. నేను డిసిసిబి బ్యాంకు చైర్మన్ గా ఎన్నికైన తర్వాత ఈ బ్యాంకులు ఒక సరైన పద్ధతిలో తీసుకురావడం జరిగింది. ఇప్పుడు రైతుల సహకారంతో ఈ బ్యాంకు టర్నోవర్ దాదాపు 2000 కోట్లకు చేరుకోవడం జరిగిందని తెలిపారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఆదిభట్లలో ఔటర్ రింగ్ రోడ్ పక్కన ఆనుకొని అనువైన ప్రాంతం, జిల్లాల నుంచి వచ్చే రైతులకు, అధికారులకు సౌకర్యార్థంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ కంబాలపల్లి గురునాథరెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ పాండురంగారెడ్డి, జిల్లాల పిఏసిఎస్ చైర్మన్ లు, డైరెక్టర్ లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఈసి శేఖర్ గౌడ్, మాజీ జెడ్పిటిసి భూపతి గల్ల మహిపాల్, మాజీ మున్సిపల్ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి, డిసిసిబి బ్యాంకు అధికారులు, ఆదిభట్ల మున్సిపల్ కమిషనర్ బాలకృష్ణ, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి వరికుప్పల సుధాకర్, పాండురంగారెడ్డి, ఉదయపాల్ రెడ్డి, భరత్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కులగణనపై కొత్త సమగ్ర సర్వే అవసరం

- ఎంపీ వద్దిరాజు డిమాండ్




**హైదరాబాద్, మహా ;** తెలంగాణ రాష్ట్రంలో కులగణన, బీసీ జనాభా లెక్కలు, వాటిపై జరుగుతున్న రాజకీయ పరిణామాల నేపథ్యంలో రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర కీలక వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల చేపట్టిన కులగణన సర్వేలో తీవ్రమైన పొరపాట్లు ఉన్నాయని, ఇది పూర్తిగా ప్రజా ద్రోహమేనని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వ నిర్లక్ష్యంతో నిర్వహించిన సర్వే తూతూమంత్రంగా జరిగిందని, దీనిని తక్షణమే రద్దు చేసి, సాంకేతికత ఆధారంగా కొత్త సర్వే చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

**సర్వే గణాంకాల్లో అవాస్తవాలు – బీసీల జనాభాలో అసంబద్ధ తేడాలు**

2014లో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వే (SKS) ప్రకారం బీసీల జనాభా 1.85 కోట్లుగా నమోదైంది. అయితే 2024లో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన తాజా సర్వేలో ఈ సంఖ్య 1.64 కోట్లకు తగ్గిపోయిందని వెల్లడైంది. అంటే, బీసీల జనాభాలో ఏకంగా 21.5 లక్షల మందికి పైగా తక్కువగా చూపించబడిందని ఆయన విమర్శించారు. జనాభా తరిగిందని చెప్పే లెక్కలు అసంబద్ధమని, ప్రతి పదేళ్లకూ 13.5% వృద్ధి చెందుతుందన్న కేంద్ర లెక్కల ప్రకారం చూస్తే బీసీ జనాభా తగ్గడం సాధ్యమా? అంటూ ఆయన ప్రశ్నించారు.

# మందుపాతర పేలి జవాన్ కు గాయాలు

**మహా భద్రాచలం :** ఛత్తీస్ ఘడ్ బీజాపూర్ జిల్లా,ఉసూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నంబి,గుంజే పర్తి మార్గ మధ్యంలోని అటవీ ప్రాంతంలో పోలీసులను లక్ష్యంగా చేసుకుని అమర్చిన మందుపాతర పేలి 202 బెటాలియన్ కి చెందిన కోబ్రా జవాన్ కు తీవ్ర గాయాలయ్యాయు. గాయపడిన జవాన్ ను బీజాపూర్ హాస్పిటల్ కు తరలించి చికిత్స అందిస్తున్నారు. జవాన్ ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని అధికారులు తెలిపారు.




# టాటా గ్రూప్ చైర్మన్ ఎన్ చంద్రశేఖరన్‌కు అరుదైన గౌరవం


## నైట్‌హుడ్ పురస్కారాన్ని ప్రకటించిన బ్రిటిష్ ప్రభుత్వం



టాటా గ్రూప్ చైర్మన్ నటరాజన్ చంద్రశేఖర్‌కు అరుదైన గౌరవం దక్కింది. బ్రిటన్, భారత్ మధ్య వ్యాపార సంబంధాలకు ఆయన చేసిన సేవలకు బ్రిటిష్ ప్రభుత్వం ఆయనకు ప్రతిష్ఠాత్మక నైట్‌హుడ్ పురస్కారాన్ని ప్రకటించింది. 'మోస్ట్ ఎక్సలెంట్ ఆర్డర్ ఆఫ్ ది బ్రిటిష్ ఎంపైర్' అవార్డును ప్రదానం చేయనున్నట్లు ఈ మేరకు బ్రిటిష్ ప్రభుత్వం విడుదల చేసిన అధికారిక ప్రకటనలో పేర్కొంది. ఈ సందర్భంగా చంద్రశేఖరన్ మాట్లాడుతూ ప్రతిష్ఠాత్మక గుర్తింపు లభించడంపై హర్షం వ్యక్తం చేశారు. బ్రిటన్ రాజు చార్లెస్‌కు కృతజ్ఞతలు తెలిపారు. టెక్నాలజీ, ఆతిథ్యం, ఉక్కు, రసాయనాలు, ఆటోమోటివ్ రంగాల్లో యూకేతో బలమైన వ్యూహాత్మక సంబంధాలను కొనసాగిస్తున్నందుకు ఎంతో గర్వపడుతున్నామన్నారు. జాగ్వార్, ల్యాండ్ రోవర్, టెట్లీ తదితర ఐకానిక్ బ్రిటిష్ బ్రాండ్ల విషయంలోనూ తాము గర్వపడుతున్నామన్నారు. యూకేలో 70వేలకుపైగా మందికిగా ఉద్యోగులు ఉన్నారన్నారు. ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయం, లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్, వార్విక్ విశ్వవిద్యాలయం, స్వాన్సీ విశ్వవిద్యాలయంతో సహా ఈ దేశవ్యాప్తంగా ఉన్న గొప్ప సంస్థలతో తాము ఫలవంతమైన, ప్రపంచ స్థాయి పరిశోధన, విద్యా భాగస్వామ్యాలను ఆస్వాదిస్తున్నామన్నారు. టాటా గ్రూప్ తరఫున, గ్రూప్‌కు మద్దతు ఇచ్చినందుకు బ్రిటిష్ ప్రభుత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. చంద్రశేఖరన్ అక్టోబర్ 2016లో టాటా సన్స్ బోర్డులో చేరారు. జనవరి 2017లో చైర్మన్‌గా నియామకమయ్యారు.

# కో ఆపరేటివ్ బ్యాంకుపై ఆర్బీఐ ఆంక్షలు

## ఆందోళనతో క్యూకట్టిన ఖాతాదారులు




**ముంబై:** కో ఆపరేటివ్ బ్యాంకుపై ఆర్బీఐ ఆంక్షలు విధించింది. దీంతో ఖాతాదారులు ఆందోళన చెందారు. పెద్ద సంఖ్యలో ఆ బ్యాంకు వద్దకు చేరుకున్నారు. తమ డిపాజిట్లు వెనక్కి ఇవ్వాలని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఆ బ్యాంకు వద్ద గందరగోళం నెలకొన్నది. మహారాష్ట్ర రాజధాని ముంబైలో ఈ సంఘటన జరిగింది. బాంద్రాలోని న్యూ ఇండియా కోఆపరేటివ్ బ్యాంక్‌పై ఆర్బీఐ ఆంక్షలు విధించింది. ఫిబ్రవరి 13 నుంచి ఆర్బీఐ ముందస్తు అనుమతి లేకుండా బ్యాంకు రుణాలు మంజూరు చేయడం లేదా పునరుద్ధరించడం, పెట్టుబడులు పెట్టడం లేదా కొత్త డిపాజిట్లను స్వీకరించడాన్ని నిషేధించింది. కాగా, ఆ బ్యాంక్ ప్రస్తుత ద్రవ్యత స్థితి దృష్ట్యా పొదుపు లేదా కరెంట్ ఖాతాల నుంచి విత్‌డ్రాలు నిలిపివేయాలని ఆర్బీఐ ఆదేశించింది. నిర్దిష్ట షరతుల ప్రకారం డిపాజిట్లపై రుణాలను ఆఫ్‌సెట్ చేయడానికి అనుమతి ఇచ్చింది. అలాగే ఉద్యోగుల జీతాలు, అద్దె, విద్యుత్ బిల్లులు వంటి ముఖ్యమైన ఖర్చులకు నిధులను వినియోగించవచ్చని తెలిపింది. ఆరు నెలల వరకు ఈ ఆంక్షలు అమలులో ఉంటాయని, ఆ తర్వాత సమీక్షించి నిర్ణయం తీసుకుంటామని ఒక ప్రకటనలో పేర్కొంది. మరోవైపు ఆర్బీఐ ఆంక్షల విషయాన్ని కస్టమర్లకు ఆ బ్యాంకు తెలియజేసింది. దీంతో బ్యాంకు ఖాతాదారులు ఆందోళన చెందారు. పెద్ద సంఖ్యలో అక్కడకు చేరుకున్నారు. తమ డిపాజిట్లు వెనక్కి ఇవ్వాలని డిమాండ్ చేశారు. వృద్ధులు, మహిళలు తమ డిపాజిట్ పత్రాలు వెంటతెచ్చారు. నగదు విత్‌డ్రా కోసం క్యూకట్టారు. అయితే బ్యాంకు సిబ్బంది అనుమతించకపోవడంతో కస్టమర్లు ఆందోళన చెందారు. దీంతో ఆ బ్యాంకు వద్ద గందరగోళ పరిస్థితి నెలకొన్నది.

# వరుసగా ఎనిమిదో రోజు నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

## 23 వేల పాయింట్లకు దిగువకు నిఫ్టీ..!

దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా ఎనిమిదో రోజు నష్టాల్లో ముగిశాయి. సెన్సెక్స్ 76వేల పాయింట్లు.. నిఫ్టీ 23వేల పాయింట్లకు దిగువన ముగిసింది. విదేశీ పెట్టుబడుల ఉపసంహరణ నేపథ్యంలో మార్కెట్లు వరుస సెషన్లలో నష్టపోయాయి. దానికి తోడు భారత్ సహా పలు దేశాలపై రెసిప్రోకల్ టారిఫ్‌లను విధిస్తామని ట్రంప్ ప్రకటించిన విషయం తెలిసిందే. ప్రధాని నరేంద్ర మోదీ అమెరికాలో పర్యటిస్తున్నారు. ఈ సమయంలోనూ టారిఫ్‌పై చేసిన వ్యాఖ్యలను సమర్థించుకున్నారు. అమెరికా ప్రెసిడెంట్ వ్యాఖ్యలు దేశీయ మార్కెట్లపై ప్రభావం చూపాయి. ఫలితంగా శుక్రవారం సైతం మార్కెట్లు నష్టాల్లో కూరుకుపోయాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 76,388.99 పాయింట్ల వద్ద ప్రారంభమైంది. ఇంట్రాడేలో 76,483.06 పాయింట్ల గరిష్ఠానికి చేరిన సెన్సెక్స్.. అత్యల్పంగా 75,439.64 పాయింట్లకు చేరింది. చివరకు 199.76 పాయింట్ల నష్టంతో 75,939.21 వద్ద ముగిసింది. ట్రేడింగ్‌లో దాదాపు 642 షేర్లు లాభాలను నమోదు చేయగా.. 3,200 షేర్లు పతనమయ్యాయి. నిఫ్టీ ప్రస్తుతం ఆల్‌టైమ్ కంటే 13శాతం తగ్గింది. సెన్సెక్స్ గరిష్ఠ స్థాయి నుంచి 12శాతం పతనమైంది. సెన్సెక్స్, నిఫ్టీ 3శాతం పనమయ్యాయి. ట్రేడింగ్‌లో అన్ని రంగాలు సూచీలు నష్టాల్లోనే ముగిశాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్, బీఎస్ఈ స్మాల్ క్యాప్ సూచీలు దాదాపు 3శాతానికిపైగా పడిపోయాయి. స్మాల్‌క్యాప్ ఇండెక్స్ డిసెంబర్ రికార్డు గరిష్ఠ స్థాయి నుంచి దాదాపు 21 శాతం తగ్గింది. అయితే, మిడ్‌క్యాప్ సెప్టెంబర్ నాటి గరిష్ట ముగింపు స్థాయి కంటే 19.5 శాతం పడిపోయాయి. అయితే, సుంకాల సడలింపు, యూఎస్ చమురు, గ్యాస్, యుద్ధ విమానాల కొనుగోలు చేయడంపై చర్చించేందుకు ప్రధాని నరేంద్ర మోదీ అమెరికా అధ్యక్షుడి ప్రతిపాదించారు. ఈ క్రమంలో ట్రంప్ సుంకాల హెచ్చరికల నేపథ్యంలో మదుపరులు అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. ట్రంప్ యూఎస్ దిగుమతులపై పన్ను విధిస్తున్న ప్రతి దేశంపై ప్రతిగా సుంకాలు విధించేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నారు. దాంతో ప్రపంచ వాణిజ్య యుద్ధం జరగవచ్చనే భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి. అయితే, సుంకాల విధింపు ఆలస్యమయ్యే అవకాశం ఉన్నా.. మార్కెట్లపై భారీగా ప్రభావం పడుతున్నది.






## రికార్డు స్థాయికి

# బంగారం ధరలు..!

## ఆభరణాలకు భారీగా తగ్గిన డిమాండ్..!

బంగారం ధరలు రికార్డు స్థాయికి చేరుకున్నాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా సరికొత్త శిఖరాలను తాకాయి. ఈ క్రమంలో బంగారు ఆభరణాలకు డిమాండ్ 80శాతం వరకు పడిపోయింది. దేశవ్యాప్తంగా ఆభరణాల విక్రేతలు అమ్మకాలు తగ్గుతున్నాయని చెబుతున్నట్లుగా ఇండియా బులియన్ అండ్ జ్యువెలర్స్ అసోసియేషన్ వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం దేశంలో పెళ్లిళ్ల సీజన్ కొనసాగుతున్నది. అయితే, ధరల పెరుగుదల నేపథ్యంలో వినియోగదారులు ఆసక్తి చూపించడం లేదు. ఫలితంగా కొనుగోళ్లు మందగించాయి. మరో వైపు చైనా డీలర్స్ కొనుగోలుదారులను ఆకర్షించేందుకు డిస్కౌంట్ ఆఫర్స్ ప్రకటించారు. ట్రంప్ నేతృత్వంలోని యూఎస్ సుంకాలు విధిస్తున్న నేపథ్యంలో ప్రపంచవ్యాప్తంగా వాణిజ్య యుద్ధం తప్పదనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఈ క్రమంలో పెట్టుబడిదారులు బంగారం పెట్టుబడులకు ఆసక్తి చూపుతున్నారు. ఈ క్రమంలో పుత్తడి ధరలు అమాంతం పెరుగుతూ వస్తున్నాయి. రికార్డు స్థాయిలో ఔన్స్‌కు 2,942.70 డాలర్లకు చేరింది. అయితే, చాలామంది వినియోగదారులు వివాహాల సీజన్ నేపథ్యంలో పసిడిని కొనుగోలు చేయాలని భావిస్తున్నారని.. కానీ ధరల పెరుగుదల కారణంగా వెనక్కి తగ్గుతున్నారని ఓ వ్యాపారి పేర్కొన్నారు. ఫోన్ చేసి ధరలు ఎప్పుడు తగ్గుతాయని.. పసిడిని కొనుగోలు చేసేందుకు సరైన సమయం ఎప్పుడో చెప్పాలని పలువురు అడుగుతున్నారని కోయంబత్తూరుకు చెందిన వ్యాపారి ముత్తువెంకట్రామ్ పేర్కొన్నారు. వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ డేటా ప్రకారం.. 2024లో భారత దేశంలో బంగారం వినియోగం 563.4 మెట్రిక్ టన్నులుగా ఉంది. ఇది చైనా కంటే ఎక్కువ. చైనాలో 511.4 టన్నుల విక్రయాలు జరిగాయి. ప్రపంచంలోనే రెండో అతిపెద్ద బంగారం వినియోగదారుగా భారత్ ఉన్నది. ప్రస్తుతం బంగారం ధరలు ఈ వారంలో పది గ్రాములకు రూ.88వేల గరిష్ఠానికి చేరాయి. 2024లో బంగారం ధరలు 21శాతం పెరిగాయి. ఈ ఏడాది కేవలం 45 రోజుల్లోనే బంగారం ధరలు 10శాతానికిపైగా పెరిగాయి. చైనీస్ న్యూ ఇయర్‌కు ముందు డిమాండ్‌ను చూశామని.. కానీ, ఇప్పుడు అధిక ధరల కారణంగా డిమాండ్ కనిపించడం లేదని ఓ చైనా వ్యాపారి పేర్కొన్నారు. జనవరిలో దేశ వాణిజ్య లోటు 20.88 బిలియన్ డాలర్లు ఉండవచ్చని అంచనా. ఇది 2024 డిసెంబర్‌లో 21.94 బిలియన్లుగా ఉంది. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నివేదిక ప్రకారం.. పెరుగుతున్న ధరల కారణంగా బంగారం దిగుమతులు తగ్గడం వల్ల మెరుగుదల ఉండవచ్చని అంచనా వేసింది. ప్రపంచ మార్కెట్లలో అనిశ్చితి కారణంగా బంగారం ధరల పెరుగుదల మధ్య డిమాండ్‌లో స్వల్ప తగ్గుదల కనిపించింది. ధరల పెరుగుదల నేపథ్యంలో పసిడి కొనుగోళ్లు తగ్గాయి. పండగలు, పెళ్లిళ్ల సీజన్ ముగిసినందున డిమాండ్ సైతం తగ్గింది. దాంతో వాణిజ్య లోటు తగ్గింది. అయితే, ముడి చమురు ధల పెరుగుదల కారణంగా వాణిజ్య లోటు స్వల్పంగా పెరిగింది. బ్రెంట్ ముడి చమురు ధరలు డిసెంబర్‌లో బ్యారెల్‌కు 73.13 డాలర్ల నుంచి జనవరిలో 78.35 డాలర్లకు చేరింది. ఫలితంగా వాణిజ్య లోటుపై ప్రభావం చూపుతున్నది.


# దేశం-విదేశం | NATIONAL-INTERNATIONAL

# ముంబై ఉగ్రదాడుల నిందితుడి అప్పగింతకు ట్రంప్ అంగీకారం




ముంబై ఉగ్రదాడి ఘటనలో దోషిగా తేలిన తహవూర్ రాణాను భారత్‌కు అప్పగించేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. 26/11 ముంబై ఉగ్రదాడిలో నిందితుడైన అత్యంత ప్రమాదకరమైన వ్యక్తిని భారత్‌కు అప్పగిస్తున్నామంటూ ట్రంప్ విలేకరులతో అన్నారు. అంతేకాదు మరింత మంది నేరగాళ్ల విషయంలోనూ అదే నిర్ణయం తీసుకుంటామని ట్రంప్ హెచ్చరించారు. భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అమెరికా పర్యటనలో ఉన్న సమయంలో ట్రంప్ నుంచి ఈ ప్రకటన వచ్చింది. ట్రంప్ ప్రకటనపై మోదీ హర్షం వ్యక్తం చేశారు. ముంబై ఉగ్రదాడి నేరస్థుడిని భారత్‌కు అప్పగించే ప్రక్రియను వేగవంతం చేసిన ట్రంప్‌నకు ధన్యవాదాలు తెలిపారు. 64 ఏళ్ల తహవూర్ రాణా పాకిస్థాన్ మూలాలతో ఉన్న కెనడా పౌరుడు. 26/11 ముంబయి ఉగ్రదాడుల్లో కీలక సూత్రధారిగా అతడిని గుర్తించారు. ప్రస్తుతం రాణా లాస్ ఏంజెల్స్ జైల్లో శిక్ష అనుభవిస్తున్నాడు. అతడిని భారత్‌కు అప్పగించాలని భారత్ గత కొంతకాలంగా అమెరికాను కోరుతోంది. భారత ప్రభుత్వం చేసిన విజ్ఞప్తికి అమెరికా గతంలోనే సానుకూలంగా స్పందించింది. ఇక అతడి అప్పగింత విషయమైన భారత్ న్యాయస్థానాల్లో పోరాడుతోంది. ఈ క్రమంలో భారత్ ప్రయత్నాలను తహవూర్ పలు ఫెడరల్ కోర్టుల్లో సవాల్ చేశాడు. తనను భారత్‌కు అప్పగించొద్దంటూ పిటిషన్‌లు వేశాడు. అయితే, రాణా చేసిన పిటిషన్లు అమెరికా ఫెడరల్ కోర్టులు తిరస్కరిస్తూ వచ్చాయి. దీంతో అతడు చివరి ప్రయత్నంగా గతేడాది అమెరికా సుప్రీంకోర్టును ఆశ్రయించాడు. ఈ మేరకు పిటిషన్ దాఖలు చేశాడు. అతడి పిటిషన్‌పై అమెరికా సుప్రీంకోర్టు విచారణ జరిపింది. విచారణ సందర్భంగా అతడి పిటిషన్‌ను కొట్టివేయాలని అమెరికా ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు అఫిడవిట్ దాఖలు చేసింది. ప్రభుత్వం దాఖలు చేసిన అఫిడవిట్‌ను పరిశీలించిన సుప్రీంకోర్టు.. రాణా అభ్యర్థనను తిరస్కరించింది. అతడిని భారత్‌కు అప్పగించాలని తీర్పు చెప్పింది. 16 ఏళ్ల క్రితం అంటే 2008 నవంబర్ 26న పాకిస్థాన్ కేంద్రంగా పనిచేసే లష్కరే తోయిబా ముఠాకు చెందిన 10 మంది ఉగ్రవాదులు ముంబైలో మారణహోమానికి పాల్పడ్డారు. కొబాలా సముద్ర తీరం వెంబడి దక్షిణ ముంబైలోకి ప్రవేశించిన ఈ ముఠా నగరంలో మారణహోమాన్ని సృష్టించారు. ఛత్రపతి శివాజీ టెర్మినస్, ఒబెరాయ్ ట్రైడెంట్, తాజ్ హోటల్, లియోపోల్డ్ కేఫ్, ముంబై చాబాద్ హౌస్, నారిమన్ హౌస్, కామా హాస్పిటల్ తదితర ప్రాంతాల్లో విచక్షణారహితంగా దాడులకు పాల్పడ్డారు. 18 మంది భద్రతా సిబ్బంది సహా 166 మందిని పొట్టన పెట్టుకున్నారు. ఈ దాడులకు అవసరమైన ప్రణాళికలు రూపొందించడంలో రాణా కీలక పాత్ర పోషించాడు. దీంతో అతడిపై కేసులు నమోదయ్యాయి. ఇక దాడి జరిగిన ఏడాది తర్వాత అంటే 2009లో షికాగోలో ఫెడరల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (ఎఫ్‌బీఐ) అధికారులు రాణాను అదుపులోకి తీసుకున్నారు. సుప్రీంకోర్టు తీర్పుతో రాణాను భారత్‌కు అప్పగించే న్యాయ ప్రక్రియను అధికారులు ఇప్పటికే ప్రారంభించారు. ఇప్పుడు ట్రంప్ ప్రకటనతో తహవూర్ రాణాను అతి త్వరలోనే భారత్‌కు తీసుకువచ్చే అవకాశాలు ఉన్నాయి.

# రష్యా డ్రోన్ దాడిలో చెర్నోబిల్ అణు రియాక్టర్ ధ్వంసం



**కీవ్:** చెర్నోబిల్ అణు విద్యుత్తు కేంద్రం రియాక్టర్‌ను రష్యా డ్రోన్ ఢీకొట్టింది. దీంతో రియాక్టర్ షీల్డ్ ధ్వంసమైంది. రష్యాకు చెందిన డ్రోన్ ఈ దాడి చేసినట్లు ఉక్రెయిన్ అధ్యక్షుడు వోల్డోమిర్ జెలెన్‌స్కీ తెలిపారు. రియాక్టర్‌లోని నాలుగవ పవర్ యూనిట్‌ను డ్రోన్ ఢీకొట్టింది. ఆ తాకిడితో అక్కడ మంటలు వ్యాపించాయి. అయితే ఆ మంటల్ని ఆర్పేశారు. శుక్రవారం ఉదయం మాత్రం ప్లాంట్ వద్ద రేడియేషన్ లెవల్స్ పెరగలేదని జెలెన్‌స్కీ తెలిపారు. పేలుడు జరిగిన కొన్ని క్షణాల్లోనే భద్రతా సిబ్బంది, వాహనాలు ఆ ప్రాంతానికి చేరుకున్నట్లు అంతర్జాతీయ అటామిక్ ఎనర్జీ ఏజెన్సీ పేర్కొన్నది. ఎటువంటి ప్రాణ నష్టం జరిగినట్లు సమాచారం లేదు. చెర్నోబిల్ న్యూక్లియర్ రియాక్టర్ లోపల, బయట రేడియేషన్ లెవల్స్ నార్మల్‌గా ఉన్నట్లు ఐఏఈఏ సంస్థ తెలిపింది. డ్రోన్ అటాక్ ఘటన తర్వాత అటామిక్ ఏజెన్సీ అప్రమత్తంగా ఉన్నది. ఎటవంటి నిర్లక్ష్యాన్ని ప్రదర్శించడం లేదని ఆ సంస్థ డైరెక్టర్ జనరల్ రఫేల్ మారియానో గ్రోసీ తెలిపారు. 1986లో చెర్నోబిల్ అణు కేంద్రంలో జరిగిన ప్రమాదం భారీ నష్టాన్ని మిగిల్చింది. కాంక్రీట్, స్టీల్‌తో కూడిన షీల్డ్ డ్యామేజ్ అయిన ఫోటోను జెలెన్‌స్కీ షేర్ చేశారు.



# సీబీఐ ఆఫీస్‌లో చోరీ..

## బీరువాలు, తలుపులు, కిటికీలనూ వదలని దొంగలు

**అగర్తలా:** ఏకంగా సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ) కార్యాలయాన్ని దొంగలు టార్గెట్ చేశారు. బీరువాలు, డోర్లు, కిటికీలతో సహా ఫర్నీచర్ మొత్తాన్ని లూఠీ చేశారు. ఒట్టి గోడలు మినహా వస్తువులేవీ కనిపించకపోవడం చూసి సీబీఐ అధికారులు షాక్ అయ్యారు. పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కొందరిని అరెస్ట్ చేశారు. త్రిపుర రాజధాని అగర్తలాలో ఈ సంఘటన జరిగింది. శ్యామలీ బజార్ క్వార్టర్ కాంప్లెక్స్‌లోని సీబీఐ క్యాంప్ ఆఫీస్ గత ఐదు నెలలుగా మూసి ఉంది. కాగా, ఫిబ్రవరి 11న సీబీఐ అధికారులు ఈ కార్యాలయానికి వచ్చారు. అత్యంత భద్రత ఉండే క్యాంప్ ఆఫీస్‌లోకి వెళ్లి చూశారు. అయితే అందులోని వస్తువులు, ఫర్నీచర్ మాయం కావడం చూసి కంగుతిన్నారు. స్టీల్ బీరువాలు, కుర్చీలు, విద్యుత్ పరికరాలు, తలుపులు, కిటికీలు ఇలా ప్రతిదాన్ని దొంగలు ఎత్తుకెళ్లడంతో షాక్ అయ్యారు. మరోవైపు సీబీఐ ఇన్‌స్పెక్టర్ అనురాగ్ ఈ చోరీపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. శ్యామలీ బజార్, ఖేజుర్ బగన్ ప్రాంతాలకు చెందిన ఆరుగురు అనుమానితులను అరెస్టు చేశారు. ఎనిమిది స్టీల్ బీరువాలు, ఏడు చెక్క కుర్చీలు, నాలుగు చైర్స్, నాలుగు కిటికీలు, ఒక గీజర్‌ను స్వాధీనం చేసుకున్నారు. కాగా, సీబీఐ కార్యాలయంలో చోరీ వెనుక ఏదైనా కుట్ర ఉన్నదా? ఫైల్స్ ఏమైనా మాయమయ్యాయా? అన్న కోణంలో కూడా పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## నూతన చీఫ్ ఎలక్షన్ కమిషనర్

# నియామకం

## 17న సెలక్షన్ కమిటీ భేటీ..!




**న్యూఢిల్లీ:** నూతన ప్రధాన ఎన్నికల కమిషనర్ ను నియమించేందుకు కేంద్ర ప్రభుత్వం సమాయత్తమవుతోంది. ప్రస్తుత చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీవ్ కుమార్ ఈ నెల 18న పదవీ విరమణ చేయనున్నారు. ఈ నేపథ్యంలో సోమవారం ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీ సమావేశమై కొత్త సీఈసీని ఖరారు చేయనుంది. ప్రధాని నేతృత్వంలోని ముగ్గురు సభ్యుల సెలెక్షన్ కమిటీలో ప్రధానితోపాటు కేంద్ర న్యాయ శాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్, లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ సభ్యులుగా ఉంటారు. ఈ ముగ్గురు సభ్యుల కమిటీ కొత్త సీఈసీ పేరును ఖరారు చేయనుంది. సీఈసీ హోదాలో రాజీవ్ కుమార్ చివరగా ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించారు. రాష్ట్రపతి ఎన్నికలు, 2024 లోక్‌సభ ఎన్నికలు కూడా రాజీవ్ కుమార్ నేతృత్వంలోనే జరిగాయి. కొత్తగా ఎంపికయ్యే చీఫ్ ఎలక్షన్ కమిషనర్ నేతృత్వంలో ఈ ఏడాది చివరన బీహార్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. వచ్చే ఏడాది పశ్చిమబెంగాల్, తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించనున్నారు. అదేవిధంగా త్వరలో అసోం, కేరళ అసెంబ్లీ ఎన్నికల ప్రక్రియ కూడా మొదలు కానుంది. రాజీవ్ కుమార్ 2022 మే నెలలో సీఈసీగా ఎంపికయ్యారు. పదవీ విరమణ తర్వాత కొన్ని నెలలపాటు హిమాలయాలకు వెళ్లనున్నట్లు రాజీవ్ కుమార్ ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన సందర్భంగా వెల్లడించారు. తిరిగొచ్చిన తర్వాత పేద పిల్లలకు విద్యాబోధన చేస్తానని అన్నారు.



# ఫౌజీలో అనుపమ్‌ఖేర్


1940నాటి హిస్టారికల్ ఫిక్షన్ బ్యాక్‌డ్రాప్‌తో ప్రభాస్ నటిస్తున్న పానిండియా యాక్షన్ డ్రామా 'ఫౌజీ'. హను రాఘవపూడి దర్శకత్వంలో మైత్రీ మూవీమేకర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రం ప్రస్తుతం నిర్మాణ దశలో ఉంది. లార్జర్ దేన్ లైఫ్ ఎలిమెంట్స్‌తో కూడిన పాన్ ఇండియా సినిమాగా దర్శకుడు హను రాఘవపూడి ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు. లేటెస్ట్ అప్‌డేట్ ఏంటంటే.. ఈ చిత్రంలో బాలీవుడ్ లెజెండ్ అనుపమ్‌ఖేర్ కీలక పాత్ర పోషిస్తున్నారు. ఈ విషయాన్ని ఆయనే స్వయంగా షేర్ చేశారు. పైగా తన పోస్ట్‌లో 'ఈ స్క్రిప్ట్ అద్భుతం' అని పేర్కొన్నారాయన. ప్రభాస్‌తో స్క్రీన్ షేర్ చేసుకోవడం పట్ల అనుపమ్ ఆనందం వ్యక్తం చేశారు. దర్శకుడు హను రాఘవపూడి ప్రతిభను కూడా ఆయన ప్రశంసించారు. 'ఇండియన్ బాహుబలి ప్రభాస్‌తో నా 544వ చిత్రం ప్రకటిస్తున్నందుకు ఆనందంగా ఉంది. ప్రతిభావంతుడైన దర్శకుడు హను రాఘవపూడి, రాజీ అనే పదానికి అర్థం తెలియని మైత్రీ మూవీమేకర్స్, మై డియర్ ఫ్రెండ్ సుదీప్ ఛటర్జీ.. ఈ కలయిక నిజంగా అద్భుతం..' అని ఆయన పోస్ట్‌లో పేర్కొన్నారు. ఇమాన్వి కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో మిథున్ చక్రవర్తి, జయప్రద కీలక పాత్రధారులు. ఈ చిత్రానికి సంగీతం: విశాల్ చంద్రశేఖర్, నిర్మాతలు: నవీన్ యెర్నేని, వై. రవిశంకర్.

### వాలంటైన్స్ డే స్పెషల్..

# హరిహర వీరమల్లు


## నుంచి సెకండ్ సింగిల్ అప్‌డేట్

ఏపీ డిప్యూటీ సీఎం, నటుడు పవర్ స్టార్ పవన్ కల్యాణ్ హీరోగా నటిస్తున్న ప్రాజెక్టులలో హరిహర వీరమల్లు ఒకటి. పిరియడికల్ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా జరుపుకుంటుంది. ఈ సినిమాను 2025 మార్చి 28న ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ప్రమోషన్స్ స్టార్ట్ చేశారు మేకర్స్. ఇప్పటికే మాట వినాలి అనే ఫస్ట్ సింగిల్‌ను విడుదల చేసిన చిత్రయూనిట్ తాజాగా సెకండ్ సింగిల్ అప్‌డేట్‌ను పంచుకుంది. ఈ సినిమా నుంచి కొల్లగొట్టినాదిరో అనే రెండో సింగిల్‌ను ఫిబ్రవరి 24న విడుదల చేయనున్నట్లు ప్రకటించింది. ఈ సందర్భంగా వాలంటైన్స్‌డేను పురస్కరించుకొని కొత్త పోస్టర్‌ను పంచుకుంది. జ్యోతి కృష్ణ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. రెండు భాగాలుగా వస్తున్న ఈ చిత్రం మొదటి పార్ట్ 'హరిహర వీరమల్లు పార్ట్: స్వార్డ్ వర్సెస్ స్పిరిట్' పేరుతో ప్రేక్షకుల రాబోతున్నది. ఈ చిత్రంలో నిధి అగర్వాల్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. బాలీవుడ్ నటుడు అర్జున్ రాంపాల్, నర్గీస్ ఫక్రీ, బాబీ డియోల్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. లెజెండరీ మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణి ఈ చిత్రానికి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.



# కొత్త సినిమాకు గ్రీన్‌సిగ్నల్?

రామ్‌చరణ్ నటిస్తున్న 16వ చిత్రం శరవేగంగా చిత్రీకరణ జరుపుకుంటున్న విషయం తెలిసిందే. బుచ్చిబాబు సానా దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రాన్ని గ్రామీణ క్రీడా నేపథ్యంలో తెరకెక్కిస్తున్నారు. కుస్తీతో పాటు క్రికెట్ బ్యాక్‌గ్రౌండ్‌లో ఎమోషనల్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఈ కథ సాగుతుందని సమాచారం. 'పెద్ది' అనే టైటిల్ కూడా ప్రచారంలో ఉంది. ఇదిలా వుండగా రామ్‌చరణ్ మరో చిత్రానికి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారని ఫిల్మ్ సర్కిల్స్‌లో వినిపిస్తున్నది. 'హాయ్ నాన్న' చిత్రంతో ప్రతిభావంతుడైన దర్శకుడిగా గుర్తింపు తెచ్చుకున్నాడు శౌర్యువ్. ఆయన ఇటీవల రామ్‌చరణ్‌కు ఓ కథని వినిపించారని తెలిసింది. కథలోని కొత్తదనం, తన పాత్ర నచ్చడంతో ఈ సినిమాకు రామ్‌చరణ్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారని అంటున్నారు. అయితే ఇందులో నిజమెంతో తెలియాలంటే మాత్రం చిత్ర బృందం నుంచి అధికారిక ప్రకటన రావాల్సిందే.



## దుల్కర్ సల్మాన్ కాంతలో హీరోయిన్‌గా భాగ్యశ్రీ భోర్సే..

# ఫస్ట్ లుక్ రిలీజ్

మలయాళ నటుడు దుల్కర్ సల్మాన్, దగ్గుబాటి రానా మల్టీస్టారర్‌గా వస్తున్న చిత్రం 'కాంత'. ఈ సినిమాకు తమిళ దర్శకుడు సెల్వమణి సెల్వరాజ్ దర్శకత్వం వహిస్తుండగా.. మిస్టర్ బచ్చన్ ఫేం భాగ్యశ్రీ బోర్సే కథానాయికగా నటిస్తుంది. స్పిరిట్ మీడియా, వేఫేరర్ ఫిల్మ్స్ పతాకాలపై రానా దగ్గుబాటి, దుల్కర్ సల్మాన్, ప్రశాంత్ పొట్లూరి, జోమ్ వర్గీస్ ఈ సినిమాను సంయుక్తంగా నిర్మిస్తున్నారు. 1950 మద్రాస్ బ్యాక్‌డ్రాప్‌లో ఈ సినిమా రాబోతుండగా.. ఈ చిత్రం మానవ బంధాలు, సామాజిక మార్పులతో గొప్ప అనుభూతిని పంచేలా ఉంటుందని దర్శకుడు ఇప్పటికే ప్రకటించాడు. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రం నుంచి మేకర్స్ ఇప్పటికే దుల్కర్ ఫస్ట్‌లుక్‌ని పంచుకోగా.. దుల్కర్ రెట్రో స్టైల్‌లో అలరిస్తున్నాడు. అయితే వాలంటైన్స్ కానుకగా తాజాగా భాగ్యశ్రీ బోర్సే ఫస్ట్ లుక్‌ని విడుదల చేసింది చిత్రబృందం. తెలుగు, మలయాళం, తమిళం, కన్నడ భాషల్లో ఈ సినిమా విడుదల కానుంది.



# క్రీడా వార్తలు | SPORTS NEWS

# పాటీదార్‌కు పగ్గాలు

## ఆర్‌సీబీ సారథిగా రజత్ నియామకం

**బెంగళూరు:** ఐపీఎల్‌లో అత్యధిక అభిమాన గణం కలిగిన ఫ్రాంచైజీలలో ఒకటైన రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) జట్టుకు కొత్త సారథి వచ్చాడు. హేమాహేమీలు సారథ్యం వహించిన ఆర్‌సీబీని ఈ సీజన్‌లో మధ్యప్రదేశ్ క్రికెటర్ రజత్ పాటీదార్ నడిపించనున్నాడు. ఈ మేరకు గురువారం ఆర్‌సీబీ ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించింది. 2022లో బెంగళూరు జట్టులోకి వచ్చిన 31 ఏండ్ల పాటీదార్.. గత రెండు సీజన్లలో నిలకడగా రాణించాడు. స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీతో పాటు సీనియర్ పేసర్ భువనేశ్వర్ కుమార్, ఆల్‌రౌండర్ కృనాల్ పాండ్యా పేర్లు సారథ్య రేసులో వినిపించినా జట్టు యాజమాన్యం మాత్రం రజత్ వైపే మొగ్గు చూపింది. అంతర్జాతీయ స్థాయి లో భారత జట్టుకు ఆడిన అనుభవం లేకపోయినప్పటికీ రజత్ గతేడాది దేశవాళీ టీ20 టోర్నీ ముస్తాక్ అలీ ట్రోఫీలో మధ్యప్రదేశ్‌కు కెప్టెన్‌గా వ్యవహరించి ఆ జట్టును ఫైనల్ చేర్చాడు. విజయ్ హజారే ట్రోఫీలోనూ నాయకుడిగా నడిపించాడు. కాగా పాటీదార్ నియామకంపై కోహ్లీ స్పందిస్తూ.. 'రజత్.. జట్టులో నువ్వు ఎదిగిన తీరు అద్భుతం. నాతో పాటు జట్టు ఆటగాళ్ల నుంచి నీకు పూర్తి మద్దతు ఉంటుంది' అని తెలిపాడు.



### చాంపియన్స్ ట్రోఫీ ప్రైజ్‌మనీ ప్రకటించిన ఐసీసీ..

# విజేతకు రూ.19 కోట్లు

**దుబాయ్:** పాకిస్థాన్ వేదికగా జరగనున్న చాంపియన్స్ ట్రోఫీకి చెందిన ప్రైజ్‌మనీ వివరాలను ఇవాళ అంతర్జాతీయ క్రికెట్ మండలి వెల్లడించింది. టోర్నీ మొత్తం ప్రైజ్‌మనీ 6.9 (60 కోట్లు)మిలియన్ డాలర్లు. అయితే విజేతకు 2.24 డాలర్ల(సుమారు 20 కోట్లు) ప్రైజ్‌మనీ ఇవ్వనున్నారు. 2017లో జరిగిన చాంపియన్స్ ట్రోఫీతో పోలిస్తే, ఈ యేడు ఇవ్వనున్న ప్రైజ్‌మనీ సుమారు 53 శాతం అధికంగా ఉన్నట్లు ఐసీసీ పేర్కొన్నది. చాంపియన్స్ ట్రోఫీలో పాల్గొనే 8 జట్లకు కనీసం లక్షా 25 వేల డాలర్లు ఇవ్వనున్నారు. ఫిబ్రవరి 19వ తేదీ నుంచి చాంపియన్స్ ట్రోఫీ జరగనున్న విషయం తెలిసిందే. టర్నీలో రన్నరప్‌కు 1.12(9.72 కోట్లు) మిలియన్ల డాలర్ల ప్రైజ్‌మనీ ఇవ్వనున్నారు. సెమీస్‌లో ఓడిన ప్రతి జట్టుకు.. కనీసం 5 లక్షల 60 వేల డాలర్ల(4.86 కోట్లు) ప్రైజ్‌మనీ అందుతుంది. చాంపియన్స్ ట్రోఫీలో ప్రతి మ్యాచ్ కీలకంకానున్నది. ప్రతి గ్రూప్ స్టేజ్‌లో గెలిచే జట్టుకు 34 వేల డాలర్ల ప్రైజ్‌మనీ దక్కుతుంది. ఇక టోర్నీలో అయిదు, ఆరవ స్థానాల్లో నిలిచే జట్లకు 3.50 లక్షల డాలర్ల ప్రైజ్‌మనీ అందనున్నది. ఏడు, ఎనిమిదవ స్థానాల్లో ఉన్న వారికి లక్షా 40 వేల డాలర్ల ప్రైజ్‌మనీ ఇస్తారు. 1996లో తర్వాత తొలిసారి పాకిస్థాన్ వేదికగా ఐసీసీ ఈవెంట్ జరుగుతోంది. 2025 ఎడిషన్‌లో మొత్తం 8 జట్లు.. రెండు గ్రూపులుగా తలపడనున్నాయి. ప్రతి గ్రూపు నుంచి టాప్ రెండు జట్లు సెమీస్‌కు ప్రవేశిస్తాయి. ఐసీసీ మెన్స్ చాంపియన్స్ ట్రోఫీ ప్రతి నాలుగేళ్లకు ఒకసారి జరగనున్న విషయం తెలిసిందే.



### ఆసీస్ టూర్‌కు 27 బ్యాగులు తీసుకెళ్లిన క్రికెటర్..

# 250 కేజీల లగేజీ ఫీజు చెల్లించిన బీసీసీఐ

**న్యూఢిల్లీ:** ఆస్ట్రేలియాలో ఇటీవల భారత్ టెస్టు సిరీస్ ఆడిన విషయం తెలిసిందే. ఆ సిరీస్‌లో టీమిండియా దారుణంగా ఓడింది. అయితే ఆ సిరీస్‌లో పాల్గొనేందుకు వెళ్లిన ఓ టీమిండియా మేటి క్రికెటర్(Indian Cricketer).. తన వెంట భారీ స్థాయిలో లగేజీ మోసుకెళ్లాడు. అతను ఆ టూర్ కోసం 27 బ్యాగులు తీసుకెళ్లినట్లు ఓ పత్రికాకథనం ద్వారా తెలిసింది. అయితే బీసీసీఐ ట్రావల్ పరిమితి రూల్స్‌ను ఆ క్రికెటర్ అధిగమించినట్లు తెలిసింది. ఆ బ్యాగుల బరువు సుమారు 250 కేజీలు ఉంటుందని అంచనా వేశారు. వాస్తవానికి విదేశీ టూర్లకు వెళ్లే క్రికెటర్లకు వంద కేజీల వరకే లగేజీ పరిమితం ఉంటుంది. కానీ ఆసీస్ టూర్‌కు ఓ పెద్ద ప్లేయర్ అదనంగా 150 కేజీల బరువు మోసుకెళ్లాడు. దీంట్లో అతనికి చెందిన బ్యాట్లతో పాటు ఫ్యామిలీ




సభ్యుల బ్యాగులు కూడా ఉన్నాయి. ఆ క్రికెటర్ బ్యాగుల్లో 17 బ్యాట్లు ఉన్నాయి. ఇంకా పర్సనల్ స్టాఫ్‌కు చెందిన ఐటమ్స్ కూడా ఉన్నాయి. బీసీసీఐ రూల్స్ ప్రకారం.. ప్లేయర్ల కుటుంబీకులు, పర్సనల్ స్టాఫ్ లగేజీ వ్యక్తిగతంగా తీసుకెళ్లాల్సి ఉంటుంది. ఇక టూర్ సాగినన్ని రోజులూ ఆ ప్లేయర్ ఫ్యామిలీ కూడా అతనే వెంటే ఉన్నది.

## గౌతమ్ గంభీర్‌కు

# షాక్..!

### హెడ్‌కోచ్ కూడా బీసీసీఐ కొత్త రూల్స్‌ను పాటించాల్సిందే..!



టీమిండియా హెడ్‌కోచ్ గౌతమ్ గంభీర్‌కు బీసీసీఐ షాక్ ఇచ్చింది. స్వదేశంలో న్యూజిలాండ్ సిరీస్, ఆస్ట్రేలియా పర్యటనలో ఓటమి తర్వాత బీసీసీఐ పది పాయింట్లతో కొత్త రూల్స్‌ను తీసుకువచ్చిన విషయం తెలిసిందే. స్వదేశంలో ఇంగ్లాండ్ జరిగిన సిరీస్ నుంచే అమలులోకి తీసుకువచ్చింది. కుటుంబంతో ఆటగాళ్లు కలిసి ఉండడం, ఆటగాళ్లు అందరూ కలిసి ప్రయాణించడం తదితర పది రూల్స్‌ను తీసుకువచ్చిన విషయం విధితమే. ఆటగాళ్లతో పాటు సపోర్టింగ్ స్టాఫ్ సైతం ఒకే హోటల్‌కు వెళ్లేందుకు అనుమతి ఉండదు. దుబాయిలో జరిగే చాంపియన్స్ ట్రోఫీకి సైతం ఇవే నిబంధనలు అమలు చేయాలని బీసీసీఐ నిర్ణయించింది. గంభీర్ పీఏ (పర్సనల్ అసిస్టెంట్) సైతం మరో హోటల్‌లోనే బస చేయాలని ఆదేశించినట్లు తెలుస్తున్నది. గతంలో ఎవరికి ఇవ్వని స్వేచ్ఛ గంభీర్‌కు బీసీసీఐ ఇచ్చింది. సపోర్టింగ్ స్టాఫ్ నుంచి ప్రతి అంశంలోనూ అతని నిర్ణయానికి పెద్ద పీట వేసింది. ఇటీవల వరుస వైఫల్యాల నేపథ్యంలో బీసీసీఐ ఆటగాళ్లతో పాటు అటు స్టాఫ్‌కు సైతం కొత్త రూల్స్‌ను తీసుకువచ్చింది. ఇంగ్లాండ్‌తో జరిగిన హోం సిరీస్‌లో గంభీర్ పీఏ ప్రతి చోటా కనిపించాడు. ఆస్ట్రేలియా పర్యటనలో పర్సనల్ అసిస్టెంట్ ఉన్నది ఒక హెడ్‌కోచ్ గంభీర్‌కు మాత్రమే. తాజాగా హెడ్‌కోచ్‌కు సైతం ఆటగాళ్లు, మిగతా సపోర్టింగ్ స్టాఫ్‌కు సైతం కొత్త రూల్స్‌ను తీసుకువచ్చింది. గంభీర్ మేనేజర్, పీఏ వీఐపీ బాక్స్‌లో కూర్చోవడం, జట్టు ప్రయాణించే బస్‌లో ప్రయాణించకూడదని, జట్టు ఉండే హోటల్‌లో ఉండకూడదని ఆంక్షలు విధించినట్లు తెలుస్తున్నది. ఇదిలా ఉండగా.. హెడ్‌కోచ్ పీఏ విషయంలో ఓ అధికారి బీసీసీఐకి ఫిర్యాదు చేసినట్లు సమాచారం. జాతీయ సెలెక్టర్ల కోసం ఏర్పాటు చేసిన కారులో గంభీర్ పీఏ ఎందుకు కూర్చున్నాడు ? ప్రైవేటు వ్యక్తి మధ్య ఇతర విషయాలను చర్చించకూడదని.. అడిలైడ్‌లో వీఐపీ బాక్స్‌లో ఎందుకు ఉన్నాడు? అనే విషయాలపై ఫిర్యాదు చేసినట్లు సమాచారం. వాస్తవానికి బీసీసీఐ డ్రెసింగ్ రూమ్ చర్చలను బయటకు లీక్ కాకుండా చూడాలని భావిస్తున్నది. గత కొన్ని నెలలుగా భారత డ్రెస్సింగ్ రూమ్ నుంచి లీక్‌లు సర్వసాధారణంగా మారాయి.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY KANDI RAMACHANDRA REDDY, printed at SRI MATHA PRINTERS, H.NO.1-1-562/1, GANDHI NAGAR, HYDERABAD. Telangana- 500020, PUBLISHED AT 43/A, MLA Colony, Road No. 12, Banjara Hills, Hyderabad. Telangana- 500034. RNI NO : APTEL/2003/09316. PH NO : 7436939999, Email : mahaapatrika@gmail.com